


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :134 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 19 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :134 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 19 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*

## చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్ కల్యాణ్...





- నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన
- 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కల్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక, పవన్ కల్యాణ్ నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కల్యాణ్ కు చూపారు.

వివరాలు 2లో..

## నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలి...

### చంద్రబాబుకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడి విజ్ఞప్తి

- ఎన్టీఆర్ వర్ధంతి
- మైదుకూరులో జరిగిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు
- పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న శ్రీనివాసరెడ్డి



పెన్ పవర్ డెస్క్:విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకు డు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి. వైఎస్సార్ జిల్లా మైదుకూరులో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా హాజరు

వివరాలు 2లో..

## స్టీల్ ప్లాంట్ కు నిధులు వచ్చాయి... ఇక చేయాల్సింది ఇదే!

- విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ
- కేంద్రం ప్రకటన పట్ల ఏపీలో సర్వత్రా హర్షం
- ప్రధాని మోదీకి ధన్యవాదాలు అంటూ లక్ష్మీనారాయణ ట్వీట్



పెన్ పవర్ డెస్క్: వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించడం పట్ల సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11, 440 కోట్లతో ఉద్దీపన ప్యాకేజీ

వివరాలు 2లో..

## కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు.. సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు!



- యావత్ దేశాన్ని కలిచివేసిన ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటన
- నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన సీల్దా కోర్టు
- సోమవారం నాడు దోషికి శిక్షను ఖరారు చేయనున్న న్యాయస్థానం
- గతేడాది ఆగస్టు 9న జరిగిన ఈ దారుణ ఘటన

పెన్ పవర్ డెస్క్:యావత్ దేశాన్ని కలిచివేసిన కోల్‌కతా ట్రైనీ వైద్యురాలు హత్యాచార ఘటన కేసులో స్థానిక సీల్దా కోర్టు ఈరోజు తీర్పును వెల్లడించింది. నిందితుడు

వివరాలు 2లో..

## నా జీవితం టీడీపీ, చంద్రబాబుకు అంకితం

- ఎన్టీఆర్ అంచెలంచెలుగా ఎదిగారన్న అచ్చెన్న
- ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దని కితాబు
- టీడీపీ తన ప్రాణం అని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:సామాన్య కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ అంచెలంచెలుగా ఎదిగారని అచ్చెన్నాయుడు అన్నారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగారని చెప్పారు. టీడీపీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చారని... బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను తొలగించింది ఎన్టీఆర్ అని అచ్చెన్న తెలిపారు.

వివరాలు 2లో..



## ఇప్పటి వరకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారు



- ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారన్న భువనేశ్వరి
- ఎన్టీఆన్ సేవలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు చేశామని వెల్లడి
- ఎన్టీఆర్ ట్రస్టు స్కూళ్లో ఉచిత విద్య, వసతి అందిస్తున్నామన్న భువనేశ్వరి

పెన్ పవర్ డెస్క్:ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని నారా భువనే శ్వరి చెప్పారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహా నటుడు ఎన్టీఆర్ అని అన్నారు. రాజకీయరంగంలో ఆయన చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఎన్టీఆర్ సేవలను ముందుకు

వివరాలు 2లో..

## ఏడు నెలల్లో ఏపీ ప్రభుత్వం రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది



- ఏపీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్న జీవీఎల్
- కూటమి ప్రభుత్వంతో ఏపీకి మంచి రోజులు వచ్చాయని వ్యాఖ్య
- వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శ

వివరాలు 2లో..

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదు

- త్వరలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటామన్న కిషన్ రెడ్డి
- మండల కమిటీల్లో సగం అధ్యక్ష బాధ్యతలు బీసీలకే ఇచ్చామని వెల్లడి
- ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదని చెప్పారు. హైదరాబాద

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై లోకేశ్ అసంతృప్తి.. సొంత నిధులతో మరమ్మతులు

- ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళి
- ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులూడిపోవడం, లైట్లు విరిగిపోవడం గుర్తించిన ఏపీ మంత్రి
- సొంత నిధులతో త్వరగా మరమ్మతులు ప్రారంభించాలని తన సిబ్బందికి ఆదేశం



పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా తన తాతకు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అక్కడకు వచ్చిన లోకేశ్ ఘాట్ పరిస్థితులు చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. సొంత నిధులతో మరమ్మతులు చేపట్టాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద గోడలు, పైకప్పు పెచ్చులూడిపోవడం, గార్డెన్‌లో ఏర్పాటు

వివరాలు 2లో..

## తృటిలో చావు నుంచి తప్పించుకుని... ఇండియాకు చేరుకున్నాం



- ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందుతున్న హసీనా
- తనపై కూడా హత్యాయత్నం జరిగిందని వెల్లడి
- 20 నుంచి 25 నిమిషాల వ్యవధిలో చావు నుంచి తప్పించుకున్నామన్న హసీనా

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో షేక్ హసీనా ఆ దేశ ప్రధాని పదవిని కోల్పోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్ లో ఆశ్రయం పొందుతున్నారు. తాజాగా ఆమె కీలక విషయాలను వెల్లడించారు. గత ఏడాది ఆగస్ట్ లో అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయని... ఆ ఘటనల్లో 600 మందికి పైగా మరణించారని హసీనా చెప్పారు. తనపై కూడా హత్యాయత్నం జరిగిందని... తాను, తన సోదరి రెహానా 20 నుంచి 25 నిమిషాల వ్యవధిలో చావు నుంచి తప్పించుకున్నామని తెలిపారు. మృత్యువు నుంచి తప్పించుకుని భారత్ కు చేరుకున్నామని చెప్పారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో ఆడియో సందేశంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో..

## వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగింది

- ప్లాంట్ ప్రైవేటీకరణను తొలి నుంచి వైసీపీ వ్యతిరేకించిందన్న అమర్ నాథ్
- కేంద్రం ఇచ్చిన ప్యాకేజీ అప్పులకే సరిపోతుందని వ్యాఖ్య
- ప్లాంట్ కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని డిమాండ్

వివరాలు 2లో..



## రేషన్ కార్డుల జారీ అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్న మంత్రి
- కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాకుంటే ఆందోళన వద్దన్న మంత్రి
- అర్హులైన వారు గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచన

పెన్ పవర్ డెస్క్: రేషన్ కార్డుల జారీ అంశంపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలోని అర్హులందరికీ కార్డులు ఇచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.కులగణన, సామాజిక,



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# డీ టెన్షన్ విధానంపై చర్చ

మానవ వనరుల నిర్మాణానికి విద్య అత్యంత కీలకమైనది. అందరికీ నాణ్యమైన విద్య అందించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో విద్యాహక్కు చట్టం 2009ను తీసుకురావడం జరిగింది. దేశంలోని 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇప్పటికే డిటెన్షన్ విధానం అమల్లో ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం నో డిటెన్షన్ విధానం కొనసాగుతున్నది. కొన్ని రాష్ట్రాలు ఏ నిర్ణయమూ తీసుకోలేదు. 2009 నాటి విద్యాహక్కు చట్టం ప్రకారం 1-8వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమల్లో ఉంటుంది. దీని ప్రకారం పరీక్షల్లో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా పై తరగతులకు ప్రమోట్ చేస్తారు. నో డిటెన్షన్ విధానం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరిగింది. డ్రాపౌట్ రేటు తగ్గి, ఉన్నత పాఠశాల స్థాయికి వచ్చే విద్యార్థినుల సంఖ్య పెరిగింది. పిల్లల్లో పరీక్షల పట్ల భయం పోయింది. కానీ, విద్యార్థులు వివిధ తరగతులకు తగ్గట్టుగా సామర్థ్యం సాధించడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్), అసెర్ నివేదికలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాదు, విద్యార్థుల్లో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన.నూతన విధానం ప్రకారం 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో కచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించనివారికి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. కానీ, 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినిని బడిలో నుంచి తొలగించకూడదని గెజిట్‌లో కేంద్రప్రభుత్వం పేర్కొన్నది. అయితే, డిటెన్షన్ విధానం తిరోగమన చర్య అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ప్రాథమిక విద్యకూ దూరమయ్యే అవకాశం ఉన్నదని వారు విమర్శిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశముంది. ఫెయిలైన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. మళ్లీ అదే తరగతి చదవాల్సిరావడం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. తద్వారా బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉన్నది. ఈ చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాలు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం జరుగుతున్నది. విద్యను సార్వత్రికం చేయడంలో ఈ చట్టం విజయవంతమైందని చెప్పవచ్చు. నేడు మెజారిటీ విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చినప్పటికీ నాణ్యతా ప్రమాణాలు లోపిస్తున్నాయని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి.ఈ విషయాన్ని అసర్ సర్వే, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలు ధ్రువీకరిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యా నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వాస్తవంగా మొదట్లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 16 ప్రకారం నో- డిటెన్షన్ విధానం ఉండేది.ఈ సెక్షన్ రెండు కీలకమైన నిబంధనలను నిర్దేశిస్తుంది. మొదటిది, ప్రాథమిక విద్యను పొందుతున్న ఏ పిల్లవాడినీ పాఠశాలనుంచి బహిష్కరించకూడదు. రెండవది, ఏ తరగతిలోనూ పిల్లలను నిలుపుదల చేయకూడదు. అనగా 8వ తరగతి వరకు విద్యార్థులను నిర్బంధించకుండా పైతరగతులకు అనుమతించాలి. పిల్లలు ప్రతి తరగతిలో ఫెయిల్ అవుతానేమో అనే భయంలేకుండా కనీస అభ్యసనస్థాయి పొందేలా చేయడం, తద్వారా డ్రాపౌట్ రేటును తగ్గించడం సెక్షన్ 16 ప్రధాన ఉద్దేశం. సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం, డ్రాపౌట్లను తగ్గించడం కోసం నో -డిటెన్షన్ విధానం ఒక సదుద్దేశంతో తీసుకురావడం జరిగింది. అయితే, దీని అమలు తీరు పలు విమర్శలను ఎదుర్కొంది. ఈ విధానం పిల్లల-స్నేహపూర్వక విద్యా వ్యవస్థను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ విద్య నాణ్యత, జవాబుదారీతనంపై ప్రభావం చూపింది. ప్రాథమిక విద్యపై ఇటీవల కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5, 8 తరగతులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేసింది. ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులపై తరగతులకు వెళ్లేందుకు తప్పనిసరిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పాసైనా, ఫెయిలైనా హాజరు శాతంతో విద్యాహక్కు చట్టం ప్రకారం పైతరగతులకు పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం విద్యార్థి ఫెయిలైతే మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. పరీక్షల ఫలితాలు వెలువడే తేదీకి రెండు నెలల్లోపే మళ్ళీ పరీక్షపెడతారు.ఒకవేళ అందులోనూ ఫెయిలైతే వారు 5, 8 తరగతులను మళ్లీ చదవాల్సి ఉంటుంది. ఫెయిలైన విద్యార్థుల జాబితాను ప్రధానోపాధ్యాయులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యేవరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది.మరోవైపు కేంద్రం నిర్ణయించినట్లు 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు చేస్తే ప్రభుత్వ విద్యా సంస్థల్లో డ్రాపౌట్లు పెరుగుతాయని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాథమిక విద్య రాష్ట్ర జాబితాలోని అంశమైనందున ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని దాదాపు 3 వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలలకు ఇది వర్తిస్తుంది.ఇప్పటికే ఢిల్లీ సహా 16 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేశాయి. డిటెన్షన్ విధానం తెలంగాణలో అమలుపై సందిగ్ధత నెలకొంది. రాష్ట్రంలో ఇటీవల విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం విద్యా కమిషన్ నియమించినది. ఇది విద్యా వ్యవస్థలో నాణ్యత, మౌలిక సదుపాయాలపై అధ్యయనం చేస్తోంది. ప్రస్తుతం 9వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమలవుతోంది.పరీక్షల్లో పాసైనా.. కాకున్నా పై తరగతులకు పంపిస్తున్నారు. కేంద్రం నూతన విద్యా విధానం 2020 తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు నూతన విద్యావిధానం అమలు దిశగా ముందుకుపోతున్నాయి. ఈ విధానంలో కూడా లోపాలు ఉన్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో పాఠశాల విద్యలో కీలక మార్పులు చేయాల్సిన అవసరమైతే ఉంది. విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం, నో డిటెన్షన్ విధానంపై విద్యాహక్కు చట్టంలో చేసిన సవరణలు సమీక్షించాలి. ప్రాథమిక స్థాయిలో నో డిటెన్షన్ విధానం రద్దువలన విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. కావున, దీనిపై పునఃసమీక్షించి 8వ తరగతి నుంచి అమలుచేస్తే బాగుంటుంది

# చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజీ తరువాయి

తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ కల్యాణ్ గారు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం

విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు.

అంతేకాదు, ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను పవన్ కల్యాణ్

త్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు.

# ఏడు నెలల్లో ఏపీ ప్రభుత్వం రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ అభివృద్ధికి ముఖ్య మంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోందని... రాష్ట్రం అన్ని విధాలా పురోగమిస్తోందని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 11,440 కోట్ల ప్యాకేజీని ప్రధాని మోదీ ఇచ్చారని జీవీఎల్ అన్నారు. విశాఖ రైల్వే జోన్ కార్యరూపం దాల్చిందని చెప్పారు. అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్ల బడ్జెట్ ను కేంద్రం ఇచ్చిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు అక్టోబర్ నెలలో అడ్వాన్స్ గా రూ. 2,800 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ కు ఇటీవల మోదీ శంకుస్థాపన చేశారని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాన్ని తాను పార్లమెంట్ లో లేవనెత్తానని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంతో ఏపీకి మంచి రోజులు వచ్చాయని జీవీఎల్ అన్నారు. గత ఏడు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం

రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించిందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. సంక్రాంతి వేడుకలు ఘనంగా జరగడం సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.

ఇక, సైబర్ నేరాల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు ఇంటర్నేషనల్ మాఫియాలా తయారయ్యారని చెప్పారు.

# వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగింది

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తొలి నుంచి కూడా తమ అధినేత జగన్ వ్యతిరేకమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైసీపీ అండగా నిలబడిందని తెలిపారు.

అప్పులు కూడా తీర్చలేని పరిస్థితిలో స్టీల్ ప్లాంట్ ఉందని అమర్ నాథ్ చెప్పారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. కేంద్రం ఇచ్చే ప్యాకేజీ అప్పులకే సరిపోతుందని చెప్పారు. వైజాగ్ సభలో మోదీ ప్యాకేజీని ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ప్యాకేజీ వెనుక మతలబు ఏమిటని అడిగారు. స్టీల్ ప్లాంట్ కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంత గనులను కేటాయించాలని అన్నారు. ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

# కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు.. సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు!

- మొదటి పేజీ తరువాయి

సంజయ్ రాయ్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య కేసులో భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల కింద సీల్దాలోని అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు రాయ్‌ను దోషిగా తేల్చింది.ఇక విచారణ సమయంలో నిందితుడు తన నేరాన్ని మొదట ఒప్పుకున్నప్పటికీ, ఆ తర్వాత తనను ఇరికించారని పేర్కొన్న విషయం తెలిసిందే. కాగా, నిందితులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును విచారించింది.

ఈ క్రమంలో ఈరోజు తీర్పు నేపథ్యంలో గట్టి భద్రత మధ్య రద్దీగా ఉండే కోర్టు గదికి నిందితుడు సంజయ్ రాయ్ ని తీసుకువచ్చారు. కాగా, కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ గతేడాది ఆగస్టు 9న దారుణ అత్యాచారం, హత్యకు గురైంది. ఈ దుశ్చర్యపై సీబీసీ దర్యాప్తు జరిపి అక్టోబర్ 7న ఛార్జిషీట్ వేసింది.

విచారణ అనంతరం, నేడు దోషిగా తేల్చిన జడ్జి అనిర్బన్ దాస్ సోమవారం శిక్షను ఖరారు చేయనున్నారు.

కాగా, నేడు తీర్పు వెలువరించిన వెంటనే మృతురాలి తండ్రి ఒక్కసారిగా కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయమూర్తిని ఉద్దేశించి వ్యాఖ్యానిస్తూ... న్యాయవ్యవస్థపై మేం పెట్టుకున్న నమ్మకాన్ని మీరు నిలబెట్టారంటూ తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు.

# స్టీల్ ప్లాంట్ కు నిధులు వచ్చాయి... ఇక చేయాల్సింది ఇదే!

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి, కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని... అదే సమయంలో విశాఖ ఉక్కును కాపాడేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు అభినందనీయమని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

“స్టీల్ ప్లాంట్ కు నిధులు వచ్చాయి. ఇక రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఎన్ఐఎల్-విశాఖ స్టీల్ ప్లాంట్) యాజమాన్యం, కార్యనిర్వాహక అధికారులు, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరిశ్రమ అభ్యున్నతికి కృషి చేయాలి. వృత్తిగత నిబద్ధతను చాటుతూ, ఉక్కు పరిశ్రమను పూర్తిస్థాయి సామర్థ్యంతో పరుగులు తీయించాలి. అయితే దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా... విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడం, లేదా, విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్రత్యేకంగా గనులు కేటాయించడం వల్లనే సత్ఫలితాలు వస్తాయి” అని లక్ష్మీనారాయణ వివరించారు.

# తృటిలో చావు నుంచి తప్పించుకుని... ఇండియాకు చేరుకున్నాం

- మొదటి పేజీ తరువాయి

గతంలో కూడా తనపై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయని హసీనా తెలిపారు. 2000 ఏడాదిలో కోటలీపర బాంబు దాడి నుంచి బయటపడ్డానని... 2004లో మరోసారి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డానని చెప్పారు. 2000లో హర్కతుల్ జీహాద్ బంగ్లాదేశ్ కు చెందిన ఉగ్రవాదులు బాంబు పెట్టి హసీనాను హతమార్చాలని చూశారు. అయితే బాంబు నిర్వీర్య బృందాలు వాటిని తొలగించడంతో ఆమె ప్రాణాలతో బయటపడ్డారు. 2004 ఆగస్టులో ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో దాడి జరిగింది. ఇందులో 24 మంది మృతి చెందగా... 500 మంది గాయపడ్డారు. ఈ దాడిలో హసీనా కూడా గాయపడ్డారు.

# నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలి...

- మొదటి పేజీ తరువాయి

కాగా.... ఆయన ముందుకు అనూహ్య ప్రతిపాదన వచ్చింది. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సీఎం చంద్రబాబుకు సభాముఖంగా విజ్ఞప్తి చేశారు.

“మాకొక కోరిక సార్! టీడీపీ ఆవిర్భవించిన 43 ఏళ్ల తర్వాత మూడో తరం నేతగా నారా లోకేశ్ గారు మన పార్టీలోకి వచ్చారు. భవిష్యత్తులో పార్టీకి భరోసా ఇవ్వాలన్నా, యువతకు భరోసా ఇవ్వాలన్నా నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలని కోరుకుంటున్నాం సార్” అంటూ సీఎం చంద్రబాబును ఉద్దేశించి శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు.

# రేషన్ కార్డుల జారీ అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లను నమోదు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి ఎవరికైనా కార్డులు రాకుంటే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డు ఇస్తామన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదు

- మొదటి పేజీ తరువాయి

లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారు. బూత్ కమిటీలు, మండల కమిటీలు, కొత్త సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలిపారు. మండల కమిటీల్లో సగానికి పైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలను అప్పగించామని చెప్పారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని... రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించామని చెప్పారు.

# నా జీవితం టీడీపీ, చంద్రబాబుకు అంకితం

- మొదటి పేజీ తరువాయి

మన దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచేనని చెప్పారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల ప్రకారం చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారని చెప్పారు. తన ప్రాణం తెలుగుదేశం పార్టీ అని... టీడీపీకి, చంద్రబాబుకి తన జీవితం అంకితమని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు, అనిత, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇప్పటి వరకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారు

- మొదటి పేజీ తరువాయి

తీసుకెళ్లేందుకే ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో ఆమె నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ ప్రతి వర్ధంతికి లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు, మరొకరి జీవితంలో సంతోషాన్ని ఇస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ట్రస్టుకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని అందించామని చెప్పారు. హైదరాబాద్ చర్లపల్లిలోని ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్లో ఉచిత విద్య, వసతి, భోజనం కల్పిస్తున్నామని తెలిపారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందిస్తున్నామని చెప్పారు. కరోనా, తుపాన్ల సమయంలో అనేక సేవలు అందించామని వెల్లడించారు.

# హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై లోకేశ్ అసంతృప్తి.. సొంత నిధులతో మరమ్మతులు

- మొదటి పేజీ తరువాయి

చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఈ ఘాట్ మరమ్మతుల కోసం అవసరమైన అనుమతులు తీసుకొని సాధ్యమైనంత తొందరగా పనులు ప్రారంభించాలని లోకేశ్ నిర్ణయించారు.

సొంత నిధులతో ఈ పనులు చేయించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పనులను వెంటనే ప్రారంభించాలని తన సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలను ఎన్టీఆర్ ట్రస్ట్‌కు అప్పగించాలని తాము గతంలోనే తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు.

# నర్సీపట్నం డిఎస్పీగా శ్రీనివాసరావు



**-ప్రస్తుత డిఎస్పి మోహన్ బదిలీ**

**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 18 ) :**నర్సీపట్నం డిఎస్పీగా పి.శ్రీనివా సరావును నియమిస్తూ శనివారం ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఆర్ మోహనరావుకు బదిలీ అయింది. ప్రస్తుతం పోతిరెడ్డి శ్రీనివాసరావు విజయనగరం జిల్లా బొబ్బిలి డిఎస్పీగా పనిచేస్తున్నారు. పోలీస్ శాఖలో చేరిన తొలి రోజుల్లో శ్రీనివాసరావు నర్సీపట్నం, కృష్ణదేవపేట స్టేషన్లలో పనిచేశారు. కోవిడ్ సమయంలోనూ నర్సీపట్నంలో రెడ్ జోన్ ఇన్చార్జిగా కొద్దిరోజులు పనిచేశారు. మరో రెండు రోజుల్లో ఆయన విధుల్లో చేరుతారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రకు చీపురు పట్టిన మంత్రి



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 18 :**
స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం శ్రీకారం చుట్టారు. ప్రతి మూడవ శనివారం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శనివారం సాలూరు మున్సిపాలిటీలో మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేత చీపురు పట్టారు. రహదారులను శుభ్రం చేశారు. స్ఫూర్తి పొందిన ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొని చీపుర్లు పట్టి శుభ్రత కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. రహదారి ప్రక్కనే ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలు బాగా పెరిగి ఉండటంతో కొడవలి పట్టి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో మూడవ శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యునిటీ ఎంగేజ్ మెంట్) ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా

పల్లెలు, పట్టణాలలో ఎక్కడా అపారిశుధ్యం ఉండకుండా మంచి ఆరోగ్యవంతమైన పరిసరాలు ఏర్పాటు చేసుకోవడం మన బాధ్యత అన్నారు. చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువుల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం - ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త - పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా మారాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఒక్కో నెలలో ఒక్కో థీమ్ తో

ప్రతి నెల ఒక థీమ్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఆమె వెల్లడించారు.

జనవరి మాసంలో "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్" థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో "సోర్సు - రిసోర్సు" , మార్చిలో "అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ - ప్రమోట్ రీయూజబుల్స్", ఏప్రిల్ లో "ఇ-చెక్, మే లో "నీరు-మీరు", జూన్ లో "బీట్ ది హీట్", జులై లో "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్", ఆగస్టు లో "మాన్ సూన్ హైజినిక్", సెప్టెంబరు లో "గ్రీన్ ఏ.పి", అక్టోబరులో "క్లీన్ ఎయిర్", నవంబరులో "పర్సనల్ అండ్ కమ్యునిటీ హైజిన్", డిశంబరు మాసంలో "ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్" థీమ్ లతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా ర్యాలిని నిర్వహించి, మానవహారాన్ని నిర్వహించారు.

అంతకముందు మాజీ ముఖ్య మంత్రి ఎన్ టి రామారావు వర్ధంతి సందర్భంగా బోసు బొమ్మ కూడలి వద్ద ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు, గర్భిణీలకు స్థానిక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార కిట్లను, అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,
జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, మున్సిపల్ కమిషనర్ సి హెచ్ సత్యనారాయణ, తహసీల్దార్ ఎన్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ వెనక మతలబ్ ఏమిటి

- సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- విశాఖపట్నంలోని వైయస్సార్‌సీపీ సిటీ కార్యాల యంలో మీడియాతో మాట్లాడిన పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు దాదాపు రూ.25 వేల కోట్ల లోటు
- కేవలం ఈ రూ.11 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ గట్టెక్కదు
- కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ అప్పులకే సరిపోవడం లేదు
- అందుకే కేంద్ర ప్యాకేజీపై కార్మికుల్లో అనుమానా లున్నాయి
- ఈ ప్యాకేజీపై ప్రధాని విశాఖ పర్యటనలో ఎందుకు మాట్లాడలేదు
- ఆ సభలో ప్రధాని, సీ.ఎం, డిప్యూటీ సీఎం ఎందుకు ప్రస్తావించలేదు
- గుర్తు చేసిన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- క్యాపిటివ్ మైన్స్, సెయిల్‌లో విలీనం, నో ప్రైవేటైజేషన్
- ఈ మూడింటిపై కేంద్రం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు
- ప్రైవేటీకరణ ఆగిపోతుందని కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలి
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ వైయస్సార్‌సీపీ పోరాట ఫలమే
- అధికారంలో ఉన్నా కార్మికులకు అండగా నిలబడ్డాం
- కార్మికుల పక్షానే వైయస్సార్‌సీపీ నిలబడి పోరాడుతుంది
- ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 18 :**
విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం సంతోషంగానే ఉన్నా, అది అప్పులకే సరిపోదని, ఆ మొత్తంతో స్టీల్ ప్లాంట్ ఏ మాత్రం గట్టెక్కే పరిస్థితి లేదని వైయ స్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మం త్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు.ప్రధా నంగా మూడు అంశాలు.విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాపిటివ్ మైన్స్, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడం, సంస్థను ప్రైవేటీకరించబోం అన్న వా టిపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపే స్తున్నట్టు కేంద్రం వెంటనే స్పష్టమైన ప్రకటన చే యాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన మా జీ మంత్రి డిమాండ్ చేశారు.ప్రెస్‌మీట్‌లో గుడివా డ అమర్‌నాథ్ ఇంకా ఏం మాట్లాడారంటే. విడ్డూ రంగా సంబరాలు విశాఖ స్టీల్ ప్లాంట్ రూ.25 వేల కోట్ల లోటులో ఉన్న నేపథ్యంలో, కేంద్రం ఇప్పుడు ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకే జీపై కార్మికుల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయని కూటమి నేతలు, ఏదో యుద్ధం గెల్చినట్లు సంబరాలు చేసుకోవడం వి డ్డూరంగా ఉంది. సగానికి సగం తగ్గిన కార్మికు లతో 7.2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఉ న్న స్టీల్ ప్లాంట్‌ను పూర్తి కెపాసిటీతో నడపడం సాధ్యమయ్యే పనికాదు. స్టీల్ ప్లాంట్‌ను కాపా డుకోవాలంటే సొంత గనులు (క్యాపిటివ్ మైన్స్) కేటాయించాలి. అలాగే సంస్థను సెయిల్‌లో విలీనం చేయాలి. మూడేళ్ల ట్యాక్స్ హాలీడే ప్రకటించాలి.విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ.. పీకల్లో తు కష్టాలు, నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ఆక్సిజన్‌గా పని చేస్తుందని భావిస్తున్నాం. అంతే తప్ప సంస్థ కష్టాలు తీరిపోవు. సంస్థ కార్మికుల మాట కూడా ఇదే. 7.2 మిలియన్ టన్నుల కెపా సిటీ ఉన్న ఈ ప్లాంట్ ఇప్పుడు కేవలం 4.2 మిలి యన్ టన్నుల కెపాసిటీతోనే పని చేస్తోంది. 20 వేల మంది ఉద్యోగులకు గానూ, 12 వేల మంది మాత్రమే పని చేస్తున్నారు. వారిలోనూ 4 వేల మంది త్వరలో పదవీ విరమణ చేస్తున్నారు. మ రో 1000 మందికి వీఆర్ఎస్ ఇవ్వాలని నిర్ణయిం చారు. వీటన్నింటి నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ తిరిగి ఎలా నిలబడుతుంది? ఎలా పని చేస్తుంది ఈ ప్యాకేజీ ఏ మూలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పటి కే రూ.25 వేల కోట్ల లోటును ఎదుర్కొంటోంది. ముడి సరుకు సరఫరా చేసిన వెండర్స్ బకాయి రూ.7 వేల కోట్లు, వాటి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, ఆ రుణాలకు వడ్డీలు ఉ ద్యోగులకు బకాయి పడ్డ వేతనాలు రూ.1600 కోట్లు, వీఆర్ఎస్ అమలు, వివిధ రకాల బెనిఫి ట్స్ అన్నీ కలిపి మరో రూ.1000 కోట్లు. ఇవన్నీ కలిపి దాదాపు రూ.25 వేల కోట్లు అవసరం. మ రి అలాంటప్పుడు ఇప్పుడు ప్రకటించిన ప్యాకేజీ ఏ మూలకు సరిపోతుంది నిజంగా స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే ప్రైవేటీక రణ ఆపుతున్నట్టు స్పష్టమైన ప్రకటన చేయాలి. కానీ, ప్రభుత్వం ఆ పని చేయకపోవడం, పలు అనుమానాలకు తావిస్తోంది. కేంద్రం ప్రకటించిన సాయం మొత్తం అప్పులకే సరిపోకపోతే ప్లాంట్ ను ఎలా నడపాలి. ప్యాకేజీపై అనుమానాలు:

కేంద్ర ప్రకటన మేరకు గత ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి ప్లాంట్ ఆస్తుల విలువ రూ.76 00 కోట్లు కాగా, అప్పులు రూ.25 వేల కోట్లు. ఈ నేపథ్యంలో మాకున్న సమాచారం ప్రకారం, కేం ద్రం ప్రకటించిన ప్యాకేజీలో నాలుగు నెలల క్రితం ఇచ్చిన రూ.500 కోట్లు, ప్లాంట్ ఖర్చు చేసిన కార్మికుల సొమ్ము రూ.1,100 కోట్లు.వెరసి మొ త్తం రూ.1,600 కోట్లు మినహాయించుకుని రూ.9,800 కోట్లు మాత్రమే ఇస్తారని తెలుస్తోం ది.ఇంకా కేంద్రం ప్రకటించిన ప్యాకేజీలో రూ.10, 300 కోట్లు ఈక్విటీ కింద, ప్రిఫరెన్షియల్ షేర్ క్యా పిటల్ కింద రూ.1,140 కోట్లు ఇస్తామని చెప్పా రు. అంటే, ప్రిఫరెన్షియల్ షేర్ క్యాపిటల్ కింద ఇచ్చిన నిధులను ఐదేళ్లలోనో, పదేళ్ల తర్వాతనో తిరిగి కట్టేసే బాధ్యత ప్లాంట్ తీసుకోవాలి. అం దుకే కేంద్ర ప్యాకేజీపై అనేక అనుమానాలు వస్తు న్నాయి.ప్రైవేటీకరణను అడ్డుకున్నది వైయస్సా ర్‌సీపీనే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించా లని 2021, జనవరి 21న ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించినప్పుడు, అప్పుడు మా ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. అప్పటి నుంచి మా ప్రభుత్వం, ఆ తర్వాత మా పార్టీ ఎప్పుడూ ప్లాంట్ కార్మికులకు అండగా నిలబడింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడే బాధ్యతను సీఎంగా వైఎస్ జగన్ తీసుకున్నారు. ఇదే విషయాన్ని నిన్నటి ప్రెస్ బ్రీఫింగ్‌లోనూ ఉక్కు శాఖ



మంత్రి కుమారస్వామి స్పష్టంగా చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతి రేకిస్తూ, 2021 మే నెలలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని కూడా ఆయ న గుర్తు చేశారు. మా పార్టీ అధికారంలో ఉన్నం తకాలం కేంద్రంపై ఒత్తిడి తెస్తూ, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకున్నాం.
కూటమి ప్రభుత్వం ఏం చేసింది కూటమి అధికా రంలోకి వచ్చాక గడిచిన ఏడు నెలలుగా స్టీల్ ప్లాంట్ గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కార్మికులకు మూడు నెలలుగా జీతాల్లేవు. ఉ ద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ కట్ ఏశారు. ప్లాంట్ పూర్తి స్థాయి కెపాసిటీతో నడవడం లేదు. చివ రకు మొన్న జనవరి 8న విశాఖలో ప్రధాని నరేం ద్రమోదీ పాల్గొన్న బహిరంగ సభలో కూడా. ఆ యన కానీ, సీఎం కానీ, డిప్యూటీ సీ.ఎం కానీ. స్టీల్ ప్లాంట్‌పై కనీసం నోరు మెదపలేదు.ఆ సభ లో పీఎం, సీఎం, డిప్యూటీ సీ.ఎం.ముగ్గురూ ఎలాంటి ప్రకటన చేయకపోవడం చూస్తుంటే అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. అందు కే ఈ ప్యాకేజీ వెనక ఏదో మతలబ్ ఉందనిపి స్తుంది. నిజంగా చిత్తశుద్ధి ఉంటే.విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అటు కేంద్రానికి, ఇటు కూటమి ప్రభు త్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే స్టీల్ ప్లాంట్‌కు క్యాపిటివ్ మైన్స్ కేటాయించాలి. ప్లాం ట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ప్రకటించాలి. నిరుపయో గంగా ఉన్న దాదాపు 10 వేల ఎక రాలు ప్లాంట్ భూములు రాష్ట్రపతిగారి పేరు మీద ఉన్నాయి. వాటిని తక్షణం స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్)పేరు మీదకు మార్చాలి. అలా చేస్తే ప్లాంట్ విలువ మైనస్ నుంచి రూ.70 వేల కోట్లకు పెరుగుతుం ది. ఇంకా ఇప్పటి వరకు స్టీల్ ప్లాంట్ వివిధ పన్నుల రూపంలో రూ.55 వేల కోట్లు చెల్లించిం ది. అందుకే గడిచిన మూడేళ్లకు సంబంధించి ట్యాక్స్ హాలిడే ఇవ్వాలి. ఆ విధంగా దాదాపు రూ.10 వేల కోట్లకు వెసులుబాటు కలుగుతుం దని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వివరించారు.

# విశాఖ ఉక్కు కు కేంద్ర ప్యాకేజీ ప్రకటనపై జనసేన హర్షం







- జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు,పార్టీ శ్రేణులు సంబరాలు
- ప్రధాని మోడీ.సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం
- ఎన్టీఆర్ చిత్ర పటానకి పూలమాలలు అర్పించిన జనసేన ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 18:**స్టీల్ ప్లాంట్ కి కేంద్ర ప్రకటించిన ప్యాకేజ్ పై హర్షం వ్యక్తం చేస్తున్నాంఅని.కూటమి ప్రభుత్వ కృషి ఫలితమే కేంద్ర ప్యాకేజీ అని అన్నారు. ముందుగా జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ పై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

కూటమి నేతల కృషి తో ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణ వైపు అడుగులు వేస్తుందని,

స్టీల్ ప్లాంట్ కి కేంద్రం కోట్ల నిధులు ఇవ్వడానికి పవన్ కళ్యాణ్ ప్రధాన కారకులని,

అనేక సార్లు స్టీల్ ప్లాంట్ కోసం ప్రధాని తో పవన్ కళ్యాణ్ మాట్లాడారని కేంద్రం సహకారంతో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని అయన అన్నారు.

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ

మోడీ విశాఖ పర్యటన తరువాత కొంతమంది చాలా ఎక్కువ మాట్లాడారని,

సరైన సమయంలో ప్రధాని సరైన నిర్ణయంతీసుకున్నారని,

విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కూడా సాధించి దేశంలోనే నెంబర్ వన్ ప్లాంట్ గా చెయ్యడానికి కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.

అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ,,,




ప్లాంట్ పునరుద్ధరణ పనులు శరవేగంగాజరుగుతున్నాయని కాప్టివ్ మైన్స్ కూడాసాధించేలా ఎన్డీయే శ్రమిస్తుందని, విడిపోయిన రాష్ట్ర ములో అతి పెద్ద పరిశ్రమ విశాఖ ఉక్కును కాపాడుకోవాలని మోడీ ఈ ఆర్థిక ప్యాకేజి ఇచ్చారన్నారు.

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ .రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ శివ శంకర్.పి ఎ సి సభ్యులు తాతారావు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పార్టీ నేతలు,ఇన్చార్జులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## 12 వ వార్డు లో టిడిపి స్థాపకుడు ఎన్టీఆర్ 29 వ వర్ధంతి

ఘన నివాళులర్పించిన వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 18:** తూర్పు నియోజకవర్గం 12వ వార్డు టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చి పేదలందరికీ కూడు గూడు గుడ్డ అందించినటువంటి మహానుభావుడు నా స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. కొనియాడడం జరిగింది.తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి పేద ప్రజలందరికీ ఆయన చేసిన సేవలను పలువురు జ్ఞాపకం చేసుకున్నారు.కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం.పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు,పోలరావు.పార్టీ సీనియర్ నాయకులు దువ్వి తాతారావు, గుండ్ర ఫణీంద్ర నాయుడు,రాపర్తి గణపతి, రేపాక బసవ దేవుళ్ళు,ధనాల ఈశ్వరరావు, సర్వసిద్ధి గోపి, పందిరి నర్సింగ్,తిమోతి, ఆనందు,దువ్విసంతోష్. వానపల్లిగణపతి. రమణ, విజయ,కృష్ణవేణి,తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్. టి.ఆర్ వర్ధంతి...



**కురుపాం, పెన్ పవర్, జనవరి- 18:**తెలుగు దేశం పార్టి వ్యవస్థాపకుడు, నటసామ్రాట్ ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కురుపాం మండల తెలుగు దేశం పార్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విప్ ,ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి గాంధీ నగర్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలు కోసం ఎన్టీఆర్ రూపొందించిన పథకాలు కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలు సాధనకు ప్రతీఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. అనంతరం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పళ్ల రొట్టెలు ను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ కెవి కొండయ్య ,నాయకులు కోలా రంజిత్ కుమార్ ,డొంకాడ రామకృష్ణ, చందక రామ కృష్ణ, కర్రి శ్రీనివాసరావు, జివి రమణమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే కార్యకర్తలకు ఐదు లక్షల బీమా అందించడంలో లోకేష్ ప్రత్యేక పాత్ర.....

- కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకుడు లోకేష్......
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్





**నాతవరం పెన్ పవర్ (జనవరి 18)**:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,మహానేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రమైన నాతవరంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలు,త్యాగాలను స్మరించుకున్నారు.కోటి సభ్యత్వాలతో తెలుగు దేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు కి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు.దేశ చరిత్రలోనే కార్యకర్తలకు రూ. 5 లక్షల బీమా అందించడంలో లోకేష్ ప్రత్యేకత చూపించడం జరిగిందని తెలియజేశారు.2014 మహానాడులో కార్యకర్తల్ని అన్నదమ్ములుగా,అక్కాచెల్లెళ్లుగా భావించి,ఇచ్చిన మాటను నారా లోకేష్ నిలబెట్టుకున్నారన్నారు.కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకుడిగా లోకేష్ లోకేష్ నిలిచేరన్నారు.స్టిల్ ప్లాంట్ అభివృద్ధి కి 11వేల కోట్లు తీసుకువచ్చిన నారా చంద్రబాబు నాయుడు సత్తా దమ్మున్న నాయకుడు అని విజయ్ అన్నారు.ఈ కార్యక్రమం లో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ జోగు బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపెల్లి వెంకటరమణ,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ అప్పి రెడ్డి మాణిక్యం, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య,మండల రైతు సంఘం అధ్యక్షులు పైల సూరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ, ఇటంశెట్టి సీతారాం, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు యువకులు పాల్గొన్నారు.

## విమ్స్ లో స్వచ్ఛ ఆంధ్ర దివస్

- స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా: విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 18:** విశాఖపట్నం విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం పరిసరాలను వైద్యులు, సిబ్బంది శుభ్రత చేశారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లొ భాగంగా స్వచ్ఛ ఆంధ్ర దివస్ ను విమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు..వి మ్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ఆస్పత్రి మొత్తం పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు.. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే వైద్యులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా.. పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గటానికి అవకాశం ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో విమ్స్ స్వచ్ఛ ఆంధ్ర దివస్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

## కె ఎస్ ఆర్ టీం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ తో పాటు దైవ,కల్చరల్,మెడికల్ క్యాంపులు....







- ఎన్నారై,టిడిపి యువ నేత (కేఎస్ఆర్ టీమ్) శెట్టి సతీష్....

**నాతవరం పెన్ పవర్ (జనవరి 18):** ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మాత్రమే కాకుండా దైవ కార్యక్రమాలు,కల్చరల్ అండ్ మెడికల్ క్యాంపులు క్రమం తప్పకుండా నిర్వహిస్తామని కె ఎస్ ఆర్ టీమ్ ఎన్నారై,టిడిపి యువనేత శెట్టి సతీష్ పేర్కొన్నారు.శనివారం కేఎస్ఆర్ టీమ్ నిర్వాహకులైన శెట్టి సతీష్ మీడియాతో మాట్లాడుతూ ఈ కే ఎస్ ఆర్ స్పోర్ట్స్ లీగ్ లో కబడ్డీ,క్రికెట్,వాలీబాల్ టోర్నమెంటులో విజయవంతంగా మూడవ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా నాతవరం గ్రామంలో పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు.అయితే ఈ సంవత్సరం సంక్రాంతికి నాతవరం గ్రామంలో నిర్వహించిన వివిధ టోర్నమెంట్లో వివిధ గ్రామాల నుండి కబడ్డీ 16 టీంలు,క్రికెట్లో 34 టీం లు,వాలీబాల్ లో 10 టీంలు పాల్గొనడం జరిగిందని అన్నారు.కబడ్డీ గేమ్ కి సంబంధించి అచ్చుతాపురం విన్నర్ గా,మొదటి రన్నర్ గా నాతవరం,రెండో రన్నర్పుగా గుండుపాల గ్రామ వారు సాధించడం జరిగిందని అన్నారు.ఇక క్రికెట్ కు సంబంధించి విన్నర్స్ గా నర్సీపట్నం అయ్యన్న టీం,రన్నర్స్ గా నాతవరం గ్రామానికి చెందిన సి ఎస్ ఎస్ టీం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.వాలీబాల్ గేమ్ కి సంబంధించి రన్నర్స్ గా నాతవరం,విన్నర్స్ గా నర్సీపట్నం విజయం సాధించడం జరిగిందన్నారు.అంతేకాకుండా ప్రధానంగా విజేతలకు స్పాన్సర్ చేసిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.సంక్రాంతి సందర్భంగా కేఎస్ఆర్ టీం తరఫున ప్రతి సంవత్సరం నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దిగ్విజయంగా,విజయవంతముగా పూర్తి అవ్వడానికి సహకరించిన వివిధ గ్రామాల క్రీడాకారులు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు,స్పాన్సర్లకు,మీడియా సోదరులకు,కేఎస్ఆర్ టీమ్ తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఆయన అన్నారు.










# మాజీ ముఖ్యమంత్రికి నర్సీపట్నంలో ఘననివాళులు







**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 18) :**తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి పైగా చేయించడం ద్వారా దివంగత నేత, స్వర్గీయ నందమూరి తారక రామారావుకు నిజమైన నివాళులు అర్పించినట్లు అయిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాలలో విజయ్ పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని పీనారిపాలెంలో, అబీద్ సెంటర్లోని ఎన్టీఆర్ స్టేడియంలో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ యువ నాయకుడు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను కోటి దాటించడం ద్వారా పార్టీ వ్యవస్థాపకుడైన ఆ మహనీయునికి నిజమైన నివాళులు అర్పించినట్లు అయిందని వ్యాఖ్యానించారు. తెలుగువాడి పౌరుషాన్ని దశ దిశల వ్యాపింపజేసిన మహనీయుడు నందమూరి తారక రామారావని కొనియాడారు. ఆయన స్థాపించిన పార్టీలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు కేసులు మాఫీ చేసుకునేందుకు తమ ఎంపీలను వాడుకుంటే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకునేందుకు పనిచేస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్ కు 11,900 కోట్లు నిధులు తీసుకురావడం ద్వారా, ఆ ప్లాంట్ కు తిరిగి ప్రాణం పోసినట్లు అయిందన్నారు. దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రానికి అవసరమైన నిధులు, ఉద్యోగాలు, పెట్టుబడులు ఇలానే వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అయ్యన్న కాలనీలో...

నర్సీపట్నం మున్సిపాలిటీ శివారు అయ్యన్న కాలనీలో టిడిపి నాయకుడు గాలి రమణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ హాజరయ్యారు. ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆ మహనీయుడు పెట్టిన పార్టీలో పని చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరణం ఈశ్వరరావు, లంక రామారావు, పెదరెడ్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి18:** మండలంలోని రాజేంద్రపాలెంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్29 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ... పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమపథకాలు తీసుకొచ్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన నాయకుడని ,
గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఐటీడీఏలను, గురుకుల పాఠశాలలను స్థాపించారని అన్నారు.అటుపై నిరుపేద వృద్ధులకు చీరలు పంపిణీ చేసారు.ఈ వర్ధంతిలో సర్పంచులు మాకాడ బాలరాజు , జె.వెంకటలక్ష్మి , పీటా సింహాచలం
నేతలు మట్టపర్తి అప్పలరాజు,ఉండా నాగేశ్వరరావు, బాసి,కాకూరు చంద్రరావు,స్థానికనేతలు మేడిబోయిన చిన్న, తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని ఎం. మాకవరంలో గొలిసింగి సత్యనారాయణ, కొర్రు రామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...!

**రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం**



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 18:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం అన్నారు. శనివారం మండలంలోని రాజేంద్రపాలెం గ్రామ సచివాలయ సిబ్బందిమొదట మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, సచివాలయ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. కాగా మండలంలోని23 సచివాలయాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాజు బాబు, డిజిటల్ అసిస్టెంట్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాగసుధ, సర్వేర్ లక్ష్మి, ఏఎన్ఎం రాజి, తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ కు ఘన నివాళులు



**గాజువాక :పెన్ పవర్ జనవరి 18:**తెలుగుజాతికి ఎనలేని సేవలు అందించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావుకు
ఘన నివాళులు అర్పించిన టిడిపి శ్రేణులు
65వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు
తెలుగుజాతికి ఎనలేని సేవలు అందించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని65 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రట్టి వాసు, అన్నారు.నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్బంగా బీసీ రోడ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి 65 వవార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా రట్టి వాసు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న,కళాప్రపూర్ణ,తెలుగు జాతి ముద్దుబిడ్డ, ప్రపంచవ్యాప్త తెలుగువారంతా ఆప్యాయంగా పిలుచుకునే అన్న మరియు అభిమానుల పాలిట దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.చలనచిత్రాల్లో, తాను పోషించిన పాత్రల ద్వారా ఎందరికో స్ఫూర్తి నివ్వడమేగాక, హైందవ సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలచిన.. మహాభారత, భాగవత, రామాయణాల్లోని పాత్రలకు సజీవ రూపకల్పన చేసి మన కళ్ళముందు కదలాడటమేగాక, తెలుగు భాష తియ్యదనాన్ని, గొప్పతనాన్ని చాటి చెప్పే 'తెలుగు పలుకు'లను తన వాక్పటిమతో కొత్తపుంతలు తొక్కించారని,అంతేకాకుండా 'ఆత్మగౌరవం' నినాదంతో రాజకీయాల్లోకి ప్రవేశించి, అపరిమితమైన 'ఆత్మవిశ్వాసం'తో ఢిల్లీ గద్దెతో మడమ తిప్పని పోరాటం చేసి, 'తెలుగు జాతి'లో ఒక మహత్తర రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చి 'తెలుగు'వారి పౌరుషాన్ని దశదిశలా చాటి, అప్పటిదాకా 'మదరాసీ'లుగా పిలవబడుతున్న 'తెలుగు జాతి'కి ఓ ప్రత్యేకమైన గుర్తింపుతో పాటు 'తెలుగు జాతి'ని సగర్వంగా ప్రపంచానికి పరిచయమూ చేశారని అన్నారు.సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ప్రజలకు మేలు చేయాలనే తపనతో రాజకీయాలలోకి వచ్చి, తెలుగుదేశం పార్టీ స్థాపించి,ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేశారు అన్నారు.తెలుగువారి ఆత్మ గౌరవం ప్రపంచం నలుమూలలకు చాటిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు.ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు మీదుగా వృదులకు పండ్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బైల్లి గాంధీ. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ అంగకృష్ణ. పల్లపాటి శివ. సింగంపల్లి దేముడు. వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రట్టి సంతోష్. కనకాల త్రినాధ్. దర విజయ్. రేఖ రోషన్. యాదగిరి ప్రసాద్. భాస్కర్. విశాఖ జిల్లా మహిళా అధికార ప్రతినిధి సమిడి ఉమా. వార్డ్ మహిళా అధ్యక్షురాలు కాకి స్వరూప. వార్డు యూనిట్ ఇన్చార్జ్ కొట్టి శ్రీలక్ష్మి. ఒడిసెల్లో ఈశ్వరరావు.
తదితరులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధన-జేసి డా. అభిషేక్.





**పాడేరు,పెన్ పవర్ జనవరి 18.** ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధన సాధ్యమని సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ పేర్కొన్నారు.స్వచ్ఛ భారత్ లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను శనివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,సిబంది తో ఏర్పాటు చేసిన స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జేసి మాట్లాడుతూ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ,సంపద సృష్టి,పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నేలా మూడవ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి, ఇప్పటికే సేకరించిన ప్లాస్టిక్ ను రి సైక్లింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాలు అధికంగా ఉన్నందున పర్యాటకులు చేత్తను ఇష్టానుసారం విడిచి వెళ్ళకుండా నిర్ణీత స్థలం కేటాయించడం,ప్లాస్టిక్ నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతకు అందరం భాద్యత తీసుకోవాలన్నారు.ఇళ్ళ నుండి తడి,పొడి చెత్తలను సేకరించి వర్మి కంపోస్ట్ కు వినియోగించాలన్నారు. గ్రామాలలోని ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేట్ చేయాలన్నారు.మతపరమైన ప్రదేశాలను, పరిశరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బహిరంగ మల విసర్జన లేకుండా ప్రతి కుటుంభం టాయిలెట్లను వినియోగించాలని సూచించారు.సందర్భంగా స్థానిక రైతు బజారులో నిల్వ ఉన్న చెత్తను తొలగించడంతో పాటు,అక్కడ దుర్గంధ భరితంగా ఉన్న కాలువలను పూడిక తీసి పరిశుభ్రం చేయించారు.ముందుగా అంబేద్కర్ కూడలి వద్ద హాజరైన వారందరూ మానవ హారంగా ఏర్పడి ప్రముఖుల ప్రసంగాలను విని అవగాహన పొందారు.హాజరైన వారందరిచే స్వచ్ఛాంద్ర, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.
జిసిసి చైర్మన్ కె.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రజల జీవనంలో భాగం కావాలని,పరిశుభ్రత ప్రజల ఆలోచనలో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తన ఇంటితో పాటు తన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.
మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, పరిశుభ్రత భాద్యత పారిశుధ్య కార్మికులది మాత్రమె కాదని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఎవరి పరిసరాలను వారే శుభ్రం చేసుకోవాలని కోరారు. చెత్త రహిత సమాజం అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలిగినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వి. కా0తమ్మ, మాజీ మంత్రి పత్తి మణికుమారి,మాజీ ఎంపిపి బి.విజయ రాణి, జిసిసి డైరెక్టర్ బి.నాగ రాజు, స్థానిక సర్పంచ్ కె.ఉషారాణి, సర్పంచులు పాండురంగ స్వామి, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలి.



కిముడుపల్లి పీసా కమిటీ ఉపాధ్యక్షులు అంగనైని ఆనంద్.





**పాడేరు,పెన్ పవర్ జనవరి18.**అల్లూరి జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛంధ్ర – స్వచ్ఛ దివస్ లో భాగంగా ఈరోజు పెదబయలు మండలం కిముడుపల్లి గ్రామంలో స్వచ్ఛంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమం కిముడుపల్లి సచివాలయం సిబ్బంది ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిముడుపల్లి పీసా కమిటీ ఉపాధ్యక్షులు అంగనైని ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి చుట్టూ పక్కల పరిసరాలు అంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఈగలు దోమలు నుండి మనకు ఎటువంటి హాని కలుగకుండా ఆరోగ్యంగా ఉంటామని, కాబట్టి ప్రతిఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే ఈ కార్యక్రమంనీ ప్రతిఒక్కరు భాగస్వామ్యం మన చుట్టూ పక్కల శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు,అనంతరం ఇంటి పక్కల శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సచివాయ సిబ్బంది జి.ధనుంజయ్,ఎం.గణేష్ , వార్డు సభ్యులు గడుగు కొండమ్మ,మాజీ వార్డు సభ్యులు పలసీ సత్యం నాయుడు,బీజేపీ నాయకులు లకే లక్ష్మి పాత్రుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై వీరేష్ చంద్రదేవ్ హర్షం



**కురుపాం, పెన్ పవర్, జనవరి -18**
- తోటపల్లి కుడి, ఎడమ కాలువలపై మినీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం
- పార్వతీపురం మన్యం జిల్లాలో తొలి హైడల్ ప్రాజెక్టుగా రికార్డు

కురుపాం: ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రధాన జీవనాధారంగా ఉన్న నాగావళి నదిపై విద్యుత్ ఉత్పత్తికి తొలి అడుగు పడింది. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలపై మినీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వివిధ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దీంతో పార్వతీపురం మన్యం జిల్లాలో తొలి హైడల్ ప్రాజెక్టుగా ఇది రికార్డు సృష్టించింది. తద్వారా ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజలు, రైతుల విద్యుత్ సమస్య లకు చెక్ పెట్టవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన వ్యక్తం చేసింది. దీనిపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గ యువ నాయకులు వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం కురుపాం నియోజకవర్గంతో పాటు పార్వతీపురం మన్యం జిల్లాలో నూతన అధ్యాయం సృష్టించనుందని తెలిపారు

## డీలర్ పోస్టుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు.



● సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్.



**పాడేరు, పెన్ పవర్ జనవరి 18.**చౌక దుకాణాల డీలర్ పోస్టుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ పేర్కొన్నారు.స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న డీలర్ పోస్టుల రాత పరీక్షల ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 19 వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాత పరీక్ష జరుగుతుందన్నారు. అపోహలకు తావులేకుండా రాత పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి చిరంజీవి పడాల్ తదితరులు పాల్గొన్నారు.





## మద్యం అధికధరలు అవాస్తవం సుమీ...!




**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి18:** మండల కేంద్రమైన రాజేంద్రపాలెం కులశేఖర్ వైన్స్ షాపులో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని నిర్ధారణ అయింది. ఈ సంక్రాంతి పండగ సందర్భంగా విక్రయాలు అధికమవడంతో ఒక దశలో మద్యం స్టాక్ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో కొంతమంది స్థానికులు మద్యం కొలుగోలుకై పోటీ పడిన తరుణంలో కొంతమందికి మద్యం కొరత ఏర్పడింది. ఇదే సమయంలో యజమాని కూడా లేకపోవడంతో సేల్స్ బాయ్ అరువు ఎట్టి పరిస్థితుల్లో లేదని చెప్పడంతో ఆగ్రహించిన కొంతమంది కొనుగోలుదారులు ఉద్దేశపూర్వకంగానే మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేసినట్టు తెలిసింది. ఈ విషయమై సేల్స్ బాయ్ పల్లోజు నూకరాజును వివరణ కోరగా... వరుసగా పండగ రెండు రోజులు మద్యం డిపోలు సెలవు కావడంతో మద్యం స్టాకు కొరత ఏర్పడిందని, మద్యం అధిక ధరలకు విక్రయించారనడంలో ఎటువంటి వాస్తవం లేదని వివరణ ఇచ్చారు.

## కార్యాలయం,పరిసరాలు శుభ్ర పరిచిన సమాచార శాఖ





**పాడేరు,పెన్ పవర్ జనవరి 18.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్,స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలంలో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గోవింద రాజులు మాట్లాడుతూ,ఇక నుండి ప్రతి నెలా మూడవ శనివారం అధికారులు,సిబ్బంది అందరూ కలసి స్వంత కార్యాలయంతో పాటు కార్యాలయ పరిసరాలను శుభ్ర పరచాలని కోరారు. అదేవిధంగా కార్యాలయంలో పైళ్ళను నిభందనల ప్రకారం సకాలంలో డిస్పోజ్ చేయాలని,ఎప్పటి పనిని అప్పుడే పూర్తి చెయాలని మరుసటి రోజుకు వాయిదా వేయరాదని సూచించారు.
ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో డివిజినల్ పిఆర్ఓ పందు రాములు, సీనియర్, జూనియర్ సహాయకులు పి.శ్రీనివాస రావు, కె. సంధ్యారాణి, టైపిస్ట్ ఇ.శ్రీనివాస రావు,రికార్డ్ అసిస్టెంట్ కే. మోహన రావు, ఆఫీసు సబార్డినేట్లు గమ్ బహదూర్, పి. వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తుంగ్లాం గ్రామంలో ఎన్టీఆర్ కు ఘన నివాళులు





**గాజువాక పెన్ పవర్ ,జనవరి 18:**మహావిశాఖ నగరపాలక సంస్థ 69 వ వార్డు తుంగ్లాం గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ అధినాయకుడు పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజా సేవకై ,వారి అభ్యున్నతకై పాటుపడేందుకు కృషి చేశారని ప్రధానంగా ప్రజలతో మమేకం కావడానికి రాజకీయాల్లోకి వచ్చారని ఆయనకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పలు సంఘ నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులర్పించారు అనంతరం మిఠాయిలు పంచుతూ పంచి నివాళులర్పించారు

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 87వ వార్డులో కార్యకర్తలు నివాళులర్పించారు...

ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్





**పెన్ పవర్ ,జనవరి 18:**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా 87వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు . ఎన్టీఆర్ పార్క్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమలు వేసి నివాళులర్పించారు అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టు,పండులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహానటుడిగా, ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని,ప్రజహిత పాలన మరియు సంక్షేమ పథకాలకు ఆరాధ్యుడిగా నిలిచారని, తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని అలాంటి మహనీయుడు మన తెలుగు రాష్ట్రంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమని అన్నారు. అనంతరం వాలీబాల్ బాల్ టోర్నమెంట్ మరియు మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాసవర్మ, సీనియర్ నాయకులు సిరసపల్లి బాబురావు, సూరిశెట్టి పెంటారావు,కర్రి వెంకటరావు,ద్రోణాద్రి అప్పలనాయుడు, కణితి ఈశ్వరరావు, ఆనంద్ కుమార్, జివి రమణ, కనకసత్యం ,జోషఫ్,భాగ్యలక్ష్మి, చొప్ప నూకరాజు, కడుపుట్ల శ్రీను,శిరసపల్లి అప్పలరాజు,జాన్ రమేష్,కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి,దాలయ్య, ఏటీయన్ మూర్తి,ఆదినారాయణ,సూరిబాబు, పెంటరావు,కర్రి దినేష్ విహార్, అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి హామీలన్నీ అబద్ధాలే.





- గద్దెనెక్కడం కోసం గడ్డి తిన్నారు
- జగనన్న నేతృత్వంలో దక్షిణాన్ని అభివృద్ధి చేశాం..
- ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్న ప్రజలు
- వివాహ వార్షికోత్సవ వేడుకల్లో మీడియాతో మాట్లాడిన వాసుపల్లి
- వాసుపల్లి దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ.

**పెన్ పవర్ జనవరి 18.**ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది పాల నలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేక డెక్ అవుట్ అ యిందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. వివాహ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన ఆశీలమెట్ట వైసిపి కార్యాల యంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ముందుగా వాసుపల్లి గణేష్ కుమార్, ఉషారాణి దంపతులు అల్లిపురం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అ మ్మవారికి స్వహస్తాలతో ప్రత్యేక పూజలు చేశా రు. అనంతరం స్థానిక వైసీపీ నేతలు, కార్పొరేట ర్లు, ఆలయ కమిటీ కమిటీ మాజీ చైర్మన్ లు, క ళాశాలల సిబ్బంది సారథ్యంలో వివాహ వార్షికో త్సవ కేక్ కటింగ్ చేసి, గజమాలలతో పుష్పగు చ్చాలు అందజేసి ఘనంగా దంపతులను సత్క రించారు. తనపై అభిమానం కురిపించిన శ్రేయో భిలాషులకు కళాశాల సిబ్బందికి వైసిపి నేతల కు కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం వాసు పల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ను కారు చౌకగా అమ్ముతుంటే అడ్డు కోలేని కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. గతం లో జగన్మోహన్ రెడ్డి కేంద్ర నిర్ణయాన్ని తిరస్క రిస్తూ అసమ్మతి ప్రకటించారన్నారు. జగన్మోహ న్ రెడ్డి నేతృత్వంలో చారిత్రాత్మకమైన కట్టడాలు కలిగిన దక్షిణ నియోజకవర్గాన్ని కోట్లాది రూపా యలతో అభివృద్ధి చేశామన్నారు. అబద్దాల మాటలతో ప్రచారం చేసి, ఈ వాసుపల్లి గణేష్ కుమార్ అభివృద్ధి పేరుతో దుకాణాలు ఇల్లులు ఖాళీ చేయిస్తారని పేదలకు తప్పుడు ప్రచారం చేసి అధికారం కోసం గడ్డి తిన్న స్థానిక ఎమ్మెల్యే కూడా ఇప్పుడు ప్రజలకు కనబడటం లేదని విమర్శించారు. జగదాంబ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఎంత విశాలమైన రోడ్లు విస్తరించామని, జంక్షన్లో నిర్మించిన క్లాక్ టవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ద విశాఖగా మారిందన్నారు. అలాగే పూర్ణ మార్కెట్ నుండి నేరుగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయానికి చేరుకునే విధంగా ఘాట్ ను నిర్మించామన్నారు. 14 కోట్లతో టౌన్ హాల్ నిర్మాణం, వైసీపీ సమక్షంలో నాడు చేపట్టిన కోట్లాది రూపాయలతో మత్స్య సంపద ఎగు మతులకు, దిగుమతులకు వీలుగా విశాఖజెట్టి ఆధునీకరణ పనులు ముమ్మరంగా జరుగుతు న్నాయన్నారు. ప్రజలకు పదేళ్ల పాలనలో ఎప్పు డు వారితోనే ఉంటూ ప్రజా దర్బారుల ద్వారా అనేక సేవలు అందించామన్నారు. ప్రజల సమస్యలు గానీ అభివృద్ధి గానీ పట్టని స్థానిక ఎమ్మెల్యే కనిపించకపోవడంతో నేడు వైసీపీ ప్రభుత్వంలో వాసుపల్లి చేసిన సేవలు ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని అన్నారు. కాలం చాలా వేగంగా నడుస్తుందని, అలాగే మా ర్పులు కూడా వస్తాయన్నారు. 2027 జమ లి ఎలక్షన్లో మళ్లీ అధికారంలోకి వస్తామని వాసుప ల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికీ ఆప్యాయంగా ఆదుకుంటున్నా రంటే జగనన్న అందించిన టైం టు టైం క్యాలెం డర్ ద్వారా పథకాలు పేదలకు చేరవేశారన్నారు. జగనన్న సీఎంగా ఉండి ఉంటే అమ్మ ఒడి ఈ సంక్రాంతి పండుగలో 640 కోట్లు ప్రతి సంవత్స రం రూపాయి అవినీతి లేకుండా అందించే వార న్నారు. జగనన్నే సీ.ఎం.గా ఉండి ఉంటే ఆటో డ్రైవర్ల కార్మికుల నుండి అన్నదాతల వరకు పథకాలు చేరేవన్నారు. కానీ సూపర్ సిక్స్ పేరుతో అందలం ఎక్కిన కూటమి ఒక్క సిక్స్ కూడా కొట్టలేక చతకల పడిపోయిందని, కనీస అవగాహన లేని పవన్ కళ్యాణ్ కు తెలియక పోగా నా ఎంతో అనుభవం కలిగిన ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడికి హామీలు ఇచ్చే ముం దు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆనాడు తెలియదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మళ్లీ జగనన్న కోసమే ఎదురుచూస్తున్నారు అంటూ వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. వివా హ వేడుకల కార్యక్రమంలో దక్షిణ వైసిపి కార్పొరే టర్లు, సీనియర్ నాయకులు, కళాశాలల సిబ్బం ది, మహిళా నేతలు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని దంపతులిద్దరకు శుభాకాంక్షలు తెలియజేశారు.





## సర్పంచ్ సారాధ్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపలకాసులమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాల పరిశుభ్రత ధ్యేయంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతకై స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం గ్రామంలో గల చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ లొంజా మురళి,కొర్ర జోగినాద్,మర్రి సూర్యనారాయణ, బూడిద వెంకటరావు, మర్రి కాంతారావు, జనసేన పార్టీ నాయకులు మధు సచివాలయం సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 11 వ వార్డు లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 18:**11వ వార్డు బాలాజీ నగర్ హాస్పటల్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా జీవీఎంసి సచివాలయం సిబ్బందితో కలిసి పాల్గొన్న 11వ వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు పేపర్ నాయుడు, కూటమి నాయకులు బిజెపి అధికార ప్రతినిధి మధుపాడ సన్యాసిరావు, జనసేన నాయకులు విక్రమ్,మురళి, కూటమి పార్టీ నాయకులు ఎం. అప్పారావు,అప్పలనాయుడు, మంగరాజు,శేఖరు,పచ్చిపాల శ్రీను, చిన్నారావ్, నాగరాజు, శ్యాము ఎర్రాజీ రావు, రమణ, మహిళలు రావాడ జయ, చందక లలిత, రాజేశ్వరి, సీత, మరియు జీవీఎంసీ పారిశుద్ధ కార్మికుల పాల్గొన్నారు,

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత








- దామరపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి సచివాలయం సిబ్బంది, పంచాయతీలో గల వివిధ శాఖల అధికారులతో, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ నినాదాలు చేస్తూ గ్రామంలోనికి ర్యాలీగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ఉన్న చెత్తను తొలగించటం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం రోజున గ్రామస్తుల యొక్క సహాయ సహకారాలతో అధికారుల యొక్క సమన్వయంతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని,ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, సర్వేయర్ బుజ్జి బాబు, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, మహిళా పోలీస్ భారతి. ఎమ్మెల్ హెచ్పి తనూజ,వీఆర్పీలు సత్తిబాబు, వివేకానంద దొర,వివోఏ పాంగి బాలరాజు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు

- తెలుగుజాతికి ఎనలేని సేవలు అందించిన మ హెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు
- 65 వ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 18 :**తెలుగుజాతికి ఎనలేని సేవలు అందించిన మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారా వు అని 65 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు రట్టి వాసు, అన్నారు.నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా బీసీ రోడ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి వద్ద గల 65 వవార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో విగ్రహానికి పూ ల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రట్టి వాసు మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, నటరత్న,కళాప్రపూర్ణ, తెలుగు జాతి ముద్దుబిడ్డ, ప్రపంచవ్యాప్త తెలు గువారంతా ఆప్యాయంగా పిలుచుకునే అన్న మరియు అభిమానుల పాలిట దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. చలనచిత్రాల్లో, తాను పోషించిన పాత్రల ద్వారా ఎందరికో స్ఫూర్తి నివ్వడమేగాక, హైందవ సంప్ర దాయాలకు ప్రతీకలుగా నిలచిన.మహాభారత, భాగవత, రామాయణాల్లోని పాత్రలకు సజీవ రూపకల్పన చేసి మన కళ్ళముందు కదలాడట మేగాక,తెలుగు భాష' తియ్యదనాన్ని, గొప్పత నాన్ని చాటి చెప్పే 'తెలుగు పలుకు'లను తన వాక్పటిమతో కొత్తపుంతలు తొక్కించారని, అం తేకాకుండా 'ఆత్మగౌరవం' నినాదంతో రాజకీ యాల్లోకి ప్రవేశించి, అపరిమితమైన 'ఆత్మవి శ్వాసం'తో ఢిల్లీ గద్దెతో మడమ తిప్పని పోరా టం చేసి, 'తెలుగు జాతి'లో ఒక మహత్తర రాజ కీయ చైతన్యాన్ని తీసుకొచ్చి 'తెలుగు'వారి పౌ రుషాన్ని దశదిశలా చాటి, అప్పటిదాకా 'మదరా సీ'లుగా పిలవబడుతున్న 'తెలుగు జాతి'కి ఓ ప్రత్యేకమైన గుర్తింపుతో పాటు 'తెలుగు జాతి'ని సగర్వంగా ప్రపంచానికి పరిచయమూ చేశారని అన్నారు.సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ప్రజలకు మేలు చేయాలనే తపనతో రాజకీయా లలోకి వచ్చి, తెలుగుదేశం పార్టీ స్థాపించి,ము ఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేశారు అన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవం ప్రపంచం నలుమూ లలకు చాటిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు మీదుగా వృదులకు పండ్లు పంపిణి చేసారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బైల్లి గాంధీ. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ అంగకృష్ణ. పల్ల పాటి శివ. సింగంపల్లి దేముడు. వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రట్టి సంతోష్. కనకాల త్రినాధ్. దర విజ య్. రేఖ రోషన్. యా దగిరి ప్రసాద్. భాస్కర్. విశాఖ జిల్లా మహిళా అధికార ప్రతినిధి సమిడి ఉమా.వార్డ్ మహిళా అధ్యక్షురాలు కాకి స్వరూ ప. వార్డు యూనిట్ ఇన్చార్జ్ కొట్టి శ్రీలక్ష్మి. ఒడిసె ల్లో ఈశ్వరరావు.తదితరులు నాయకులు అభి మానులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరం




**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 18 :**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడుపల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు. కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు. 65 వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు. 71వ కార్పొరేటర్ రాజన్న రామారావు. 79 వార్డ్ కార్పొరేటర్ శ్రీనివాసరావు మరియు గాజువాక నియోజకవర్గం ముఖ్య నాయకులు తమిరీ శివప్రసాద.కె.లెనిన్ బాబు కె. దీప్తి 85 వార్డ్ ఇన్చార్జ్ కరిదసేంద్ర. తెలుగు మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి. 69వ ఇంచార్జ్ అక్కిరెడ్డి శ్రీనివాసరావు. 65వ ఇంచార్జ్ పై బైపల్లి గాంధీ.. చెరుకూరి నాగేశ్వరరావు నమ్మి సింహాద్రి. సింగూర్ ఆనంద్. వెంకటరమణ.కె స్వరూప రాణి. అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని రక్త దానం చేశారు.

# సంక్షేమ సంస్కర్త ఎన్టీఆర్

- ఘనంగా నివాళులర్పించిన భీమిలి ఎమ్మెల్యే గంటా





**భీమిలి, పెన్ పవర్, జనవరి 18. :**పేదలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన సంస్కర్త అన్న ఎన్టీఆర్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 29 వ వర్ధం తి సందర్భంగా శనివారం రామకృష్ణ బీచ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే 100 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో సహా పెకిలించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని చెప్పారు. తెలుగు జాతి ఖ్యా తిని ప్రపంచం నలుమూలలకు ప్రసరింపజేసిన ఎన్టీఆర్ కారణజన్ముడని కొనియాడారు. ఎన్టీ ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు కోటి పార్టీ సభ్యత్వాలతో ప్రభంజనం సృష్టించారని చెప్పారు. పార్టీకి వెన్నెముకగా నిలిచిన కార్యక ర్తల కోసం ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు. తెలుగువారి ఆరాధ్య దైవంగా, ఆపదలో ఆదుకున్న అన్నలా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల పునరుజ్జీవ ప్యాకేజీకి చంద్రబాబు కృషే ప్రధాన కారణమన్నారు. ఎంపీ ఎం.భరత్, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం. ప్రణవ గోపాల్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లివర్ సమస్యతో బాధపడుతున్న కొర్ర సీతన్నకు ఆదివాసి ట్రస్ట్ ఆపన్న హస్తం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పనసలబుద్ది గ్రామానికి చెందిన కొర్ర సీతన్న గత కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతూ సరైన వైద్య సహాయం అందక తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. అసలే నిరుపేద కుటుంబం. ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. దీంతో ఏం చేయాలో తెలియని స్థితిలో అనారోగ్యంతో బాధపడుతున్న కొర్ర సీతన్నకు ఆదివాసి ట్రస్ట్ ఆపన్న హస్తం అందించింది. అనారోగ్యంతో బాధపడుతున్న కొర్ర సీతన్న కుటుంబ సభ్యులు ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్ ను కలిసి తమ సమస్యను వివరించగా వెంటనే స్పందించిన ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ తమ కార్యాలయంలో ట్రస్ట్ హెల్త్ కార్డు అందజేసి శాస్త్ర చికిత్స నిమిత్తం సీతన్నను విశాఖపట్నంలోని కార్పొరేట్ ఆసుపత్రికి పంపించడం జరిగింది.

## జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కృషి ఫలితంగానే స్టీల్ ప్లాంట్ కు భారీ ప్యాకేజీ.....

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర......




**గొలుగొండ పెన్ పవర్ (జనవరి 18):** జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి,పోరాటాలు,విజ్ఞప్తుల మేరకే కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు భారీ ప్యాకేజీ ప్రకటించిందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. శనివారం గొలుగొండలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అభ్యున్నతి కోసం రూ.11,440 కోట్లు భారీ ప్యాకేజీ ప్రకటించడం హర్షణీయమన్నారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వద్దంటూ లాభాల బాట పట్టించేందుకు సహకరించాలని పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఎన్నో విజ్ఞాపణలు చేశారన్నారు.పవన్ కళ్యాణ్ చేసిన విజ్ఞాపనలను పరిగణలోనికి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు భారీ సాయం ప్రకటించిందన్నారు. ఈ మేరకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు,కార్యకర్తల తరపున ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్బాబు, డాక్టర్ కోనా నారాయణరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్ తదితరులు పాల్గన్నారు.

## జిల్లాపరిషత్ సమావేశంలో అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే.



**అరకులోయ పెన్ పవర్ 18:** ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతిని ధులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు పార్టీ నాయకులతో శంకుస్థాపన చేయడమేంటని అరకులోయ శాసనసభ్యులు రేగం మత్స్య లింగం ఉమ్మడి విశాఖ అల్లూరి జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. శనివారం విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతగిరి మండలం గుమ్మ పంచాయతీలో రూ.11కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు టిడిపి నేతల శంకుస్థాపన చేసిన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులైన తనను అనంతగిరి జడ్పిటిసిని ఎంపీపీని స్థానిక ప్రజాప్రతినిధులకు గాని సమాచారం ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. దీంతో ఈయనకు మద్దతుగా జడ్పిటిసి దీసరి గంగరాజు, ఎంపీపీ శెట్టి నీలవేణి అధికారులు నిలదీసే ప్రయత్నం చేశారు. తమ మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న అధికారులు ఎందుకు వివక్ష పాటిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇటువంటి వివక్ష ఎప్పుడైనా చూపారని మత్స్యలింగం అధికారులను ప్రశ్నించారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా ప్రతినిధులైన ప్రతి ఒక్కరికి అధికారులు సమాన ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ఇటీవల అధికారుల నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తుందని. అనంతగిరిలో జరిగే కార్యక్రమాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఏ నాయకుడి కోసం అయినా ఏ అధికారైన పని చేయాలనుకుంటే వారి జండా పట్టుకొని వారి ఇంటి దగ్గర పని చేయాలని ఆయన హెచ్చరించారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించిన 85వ వార్డు టిడిపి శ్రేణులు





**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 18:**స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 85వ వార్డులో వార్డ్ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో పెదమడక మినీ జగదాంబలో, శివాలయం దగ్గర హైవేలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .తదనంతరం అగనంపూడి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ లో కర్రి దశేంద్ర గారి ఆర్థిక సహాయంతో డెలివరీ అయిన బాలింతలకు ,పేషెంట్లకు ,హాస్పిటల్లో ఉన్న అవుట్సోర్సింగ్ స్టాఫ్ కు పండ్లు రొట్టెలు పాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు దశేంద్ర మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు కూడా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన స్థాపించినటువంటి తెలుగుదేశం పార్టీని ఎటువంటి బేదాలు లేకుండా బలోపేతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు, కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాదు, ప్రధాన కార్యదర్శి విందుల రాజు , జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్ , బిజెపి అధ్యక్షులు కోసూరు తాతారావు,గంతకోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ, నెల్లి శ్రీనివాస రావు,డొక్కా రమేష్ ,మాడిస వెంకట్రావు,కడవల రమణ, బంధం ధనా బాబు, ముచ్చురాజు, పొన్నగంటి వెంకటరమణ,కొర్రాయి జగదీష్ ,ఛందు రమేష్, ఈగల నరసింగరావు,ఊరుకూటి రాజు, దానబాల అర్జున్, తలారి శ్రీనివాసరావు, సిమ్మిటి అర్జున్, దొప్ప చినవెంకటరమణ,కర్రి తలుపుల నాయుడు, కర్రి చినరాజు,బేత హనుమంతరావు, అలమండ శ్రీను, వంకర రాము, బంధన అప్పలరాజు, దానబాల పైడికొండ, ఛట్టి నాగరాజు, కర్రి ముసిలి నాయుడు, మహిళ అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, పట్టా పైడిరత్నం , గంతకోరు సత్యవతి,రావాడ శిరీష, ఈగల లోకేశ్వరి, పూడి సత్యారావు, గుదే శంకర్, పచారి రాము, తదితరులు పాల్గొన్నారు.



## వంతెన ప్రమాదకర రంధ్రంని మరమ్మత్తులు చేపట్టాలి?

ఏపీకాంగ్రెస్ పార్టీ నాయకుడు చిన్న స్వామి డిమాండ్.

**అరకులోయ పెన్ పవర్ 18:**అరకు పంచాయతీలో బురదగడ్డ వద్ద వంతెన ప్రమాదా స్థలాన్ని ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచి పెంట చిన్నస్వామి శనివారం పరిశీలించారు. తక్షణమే వంతెన మరమ్మతులు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. అరకు సమీపంలో బురదగడ్డ వంతెనకు ఆనుకొని రోడ్డుకు పెద్ద రంధ్రం ఏర్పడిందని. ప్రమాదకరంగా మారిందని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురి అయి ఉన్నారని వాహనదారుల ప్రాణాలు పోయే ప్రమాదము పొంచి ఉందని సుమారు మూడు సంవత్సరము నుండి ఈ మార్గంలో చాలామంది ఉన్నతాధికారులు ప్రయాణం చేస్తున్న వారికి ఈ ప్రమాదకర దృశ్యం కనబడలేదని ఆయన ప్రశ్నించారు. అరకు పాడేరు ప్రధాన రోడ్డు కావడంతో నిత్యం స్థానికులు పర్యాటకులు వాహనాలు రాకపోకలతో రద్దీగా ఉంటుందని ప్రమాదకరంగా రోడ్డును మరమ్మతు చేయకపోవడం దుర్మార్గమని చిన్న స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. వంతెన ప్రమాదాన్ని గుర్తించి అరకు పాడేరు ప్రధాన రహదారి ప్రమాదానికి పొంచిన రహదారిని మరమ్మతులకు అధికారులు స్పందించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎ.న్టీ.ఆర్ వర్ధంతి వేడుకలు



**పద్మనాభం,పెన్ పవర్ ,జనవరి 18 :**మండల కేంద్రమైన పద్మనాభం మండల కాంప్లె క్స్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ పార్కులో మండల అధ్యక్షులు సమక్షంలో శనివారం ఎ.న్టీ.ఆర్ వర్ధం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, కార్యకర్తలు ముందు గా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు, అనంతరం కోరాడ రమణ మాట్లాడు తూ ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చే స్తూ తెలుగుజాతి అక్కచెల్లెమ్మలకు అన్న మన ఎన్టీఆర్ అని తెలియజేస్తూ ఆయన చేసిన సేవ లను కొనియాడారు,

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురుమినా లీలావతి, మాజీ జడ్పీటీసీ కే దామోదర్ రావు, మండల టిడిపి అధ్యక్షురాలు పావని, కృష్ణాపురం ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు, టిడిపి నాయకులు ఆర్య ఎన్ మూర్తి, జి.మహే ష్ ,జి ప్రసాద్, తదితర పార్టీ నాయకులు పాల్గొ న్నారు.

## యలమంచిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం





**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 18 :** జీవీఎంసీ 90వ వార్డు పరిధిలో బుచ్చిరాజుపాలెం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం వార్డ్ ప్రెసిడెంట్ యలమంచిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు నిత్యవసర సరుకులు, పళ్ళు, ఫలహారాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మాజీ కార్పొరేటర్ మళ్ళా అప్పారావు, పిల్లల మాణిక్యం, శరగడం అరుణ్, శరగడం నాయుడు, పోతల సతీష్, జ్యోతి, వెంకటలక్ష్మి, మణి, ధనలక్ష్మి, దుర్గ, ఉషా, పెద్ద అప్పారావు, చిన్న అప్పారావు, గోవింద్, బొడ్డేటి శ్రీరాములు, దొడ్డి సత్యనారాయణ, తనకాల రమణ, వేగి వెంకటరావు, సంతోష్, మల్ల రాజు, నరసింగరావు, లీలేశ్వరరావు, కుమార్ రాజ్ , సురేష్, కర్రి మధు, వెంకటరావు(పెద్ద ), శ్రీను, నమ్మి రవి, ఉప్పాటి శివ, సూరిశెట్టి రమణ, నర్సింగ్, యలమంచిలి కిషోర్, సూరిశెట్టి శ్రీను, గుణవతి, గోవింద్, సాయి, దీపు, మల్ల మధు, మొల్లి సాయి, అబ్దుల్లా, బొమ్మిడి శ్రీను, మరియు అభిమానులు భారీ ఎత్తున పాల్గున్నారు.

## మండల కాంప్లెక్స్ లో క్లీన్ అండ్ గ్రీన్




**పద్మనాభం. పెన్ పవర్ జనవరి 18 :**మండల ప్రజా పరిషత్ పద్మనాభం ఆద్వర్యం లో ప్రతీ నెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రయం లో భాగం గా పద్మనాభం మండలం లో గల 22 గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమంలు ,ర్యాలీ లు నిర్వహిం చడం అయినది . ఈ కార్యక్రమంలో ఎం.పీ. డీ.వో ఎం విజయ్ కుమార్ తాసిల్దార్ కే ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..

తెలుగు ఫిల్మ్ డైరెక్టర్ మరియు పాడ్యూసర్ వై వి ఎస్ చౌదరి



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 18 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామిని తెలుగు ఫిల్మ్ డైరెక్టర్ మరియు పాడ్యూసర్ వై వి ఎస్ చౌదరి దర్శించుకున్నారు. వారికి సూపరింటెండెంట్ విక్రమ్ గారు మరియు సూర్యనాయణ స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకొని బేడమండపం ప్రదక్షణం చేశారు.అంతరాలయంలో పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి ప్రసాదం అందజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్





● అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి 18:** స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యాక్రమం జిల్లాలో నిర్వహించడం ద్వారా స్వచ్ఛ విశాఖగా తీర్చిదిద్దాలనే జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని శనివారం ఉద యం జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్ట రు అధ్యక్షతన కార్యాలయ సిబ్బంది కార్యాల య పరిసారాలను శుభ్రం చేసి నిర్వహించారు. ఈ సంధర్భముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ఈ కా ర్యక్రమంలో జిల్లా యంత్రాంగం అంకితం కావా లని సూచించారు. ఈ సంధర్భముగా జిల్లా కలె క్టరు కార్యాలయంలో పలు సెక్షన్ లను కలియ తిరుగుతూ పరిశుభ్రత పట్ల ఉద్యోగులకు అవ గాహన కలిగించారు.అనంతరం అధికా రులు, సిబ్బందితో జిల్లా కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జనవరి 18 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి కృషి ఫలితంగానే స్టీల్ ప్లాంట్ కు భారీ ప్యాకేజీ

అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి18:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి పోరాటాలు విజ్ఞప్తి మేరకే కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు భారీ ప్యాకేజీ ప్రకటించినందని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కృషి ఫలించిందని, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం గత ఐదు ఏళ్లుగా గళం విప్పిన జనసేన పార్టీ అధినేత కల సకారం కావడం ఆనందంగా ఉంది అని ఆయన తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా పవన్ కళ్యాణ్ ర్యాలీలలో పాల్గొన్నారు అని, ఉద్యమాల్లో పాల్గొన్నారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అభ్యున్నతి కోసం 11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించటం హర్షనీయమన్నారు. విశాఖ హుక్కు ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వద్దు అంటూ ఉక్కు పరిశ్రమ లాభాలు బాట పట్టేందుకు సహకరించాలని పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఎన్నో విజ్ఞప్తులు చేశారన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులను పరిగణలోనికి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కు భారీ సాయం ప్రకటించినది అన్నారు. ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ కు భారీ స్థాయిలో సహాయమందటం హర్షించదగ్గ విషయమని, అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా..

అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ నాయకత్వంలో పరిసరాలు పరిశుభ్రం







**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 18 :** స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీసులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనకాపల్లి, జనవరి 18 తేదీన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నేడు అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ నాయకత్వంలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కార్యాలయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. అదనపు ఎస్పీ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ యొక్క ప్రాధాన్యాన్ని వివరించుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి మన ప్రధాన బాధ్యతని చెప్పారు. పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందే అవకాశం ఉంటుందని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేకాక, కార్యాలయ సిబ్బందిని డస్ట్ బిన్‌ల వినియోగానికి అలవాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ టీ.లక్ష్మి, ఎస్సైలు రమణయ్య, వెంకన్న, ఆదినారాయణ, కామేశ్వరరావు తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.పీ భరత్ కు ఘన స్వాగతం

**విశాఖ స్టీల్ ప్లాంట్ కూటమి యూనియన్ లు టిఎన్టియుసి బి.ఎం.ఎస్, డి.ఎస్.సి.యు నేతలు మరియు స్టీల్ ప్లాంట్ కార్మికులు.**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 18 :**విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్ల రూపం లో ప్రత్యేక ప్యాకేజీ నీ కేంద్రం అందించడంలో కీలక పాత్ర పోషించిన విశాఖపట్నం ఎం.పీభరత్ ను స్టీల్ టీ యన్ టి యు సి నేతలు శనివారం విశా ఖపట్నం ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికా రు.ఈ కార్యక్రమంలో స్టీల్ టి. ఎన్. టి. యూ. సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి రాష్ట్ర టి ఎన్ టి యు సి నాయుకులు కోగంటి లెనిన్ బాబు విళ్ళ రామ మోహన్ కుమార్, గుమ్మడి నరేంద్ర కుమార్ కొల్లి శివ నాగేశ్వరావు పెద్దాడ సోమినా యుడు మండవ రఘు ప్రసాద్ మొల్లి రమేష్ చిరంజీవి సునీల్ బీఎంఎస్ నాయుకులు కామి నేని శ్రీనువాస్ వీఎస్పీయూ ప్ర ధాన కార్యదర్శి కాంద్రేగుల శ్రీనువాస్ నాయుడు అర్జీల వెంకట రమణ జనసేన యూనియన్ నాయుకులు పి ఎన్ ఆర్ లక్ష్మణరావు తెలుగు మహిల నాయు కురాలు అడుసిమిల్లి దీప్తి మండవ జ్యోతి స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## 11వ వార్డు లో టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 18:** 11వ వార్డు శ్రీ దుర్గాలమ్మ గుడి దగ్గర వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు.ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహమునకు పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో నాయుడు. కృష్ణంరాజు.ఎం.అప్పారావు, ఆదినారాయణ రాజు, చిన్నారావ్,శేఖరు,కిషోర్,ప్రేమ్ కుమార్,వెంకటేశ్వరరావు, సబ్బవరపు అప్పలనాయుడు, దేవుడు,ఎరాజీ రావు,మహిళా నాయకురాలు రావడ జయ, రేఖా జ్యోతి,మజ్జి లక్ష్మి.బేగం, చందక లలిత,సీత మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు,

# స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గణబాబు





**పశ్చిమ ఎమ్మెల్యే చేతులు మిదిగా వృద్ధులకు చీరలు పంపిణీ**

**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 18 :** పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం, గోపాలపట్నం నందు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతులు మీదుగా వృద్ధులకు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ వెండితెర మీద మగుటం లేని మహారాజుగా స్వర్గీయ నందమూరి తారక రామారావని, పేదవాడికి కిలో రూ.2 రూపాయలకే బియ్యం అందజేశారని, సొంతింటి కల నెరవేర్చిన మహనీయుడని, మరియు అవ్వ, తాతలకు వృద్ధాప్య పింఛన్లు విధానం అమలుకు శ్రీకారం చుట్టారనన్నారు.

తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ మరియు టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, మూర్తి పట్నాయక్, బంగారు తులసిరామ్, దాడి రమేష్ నాయుడు, ప్రతాప్, గొర్లె నరసింగరావు, నరవ ఆనుష, కంపర ఆనంద్, అల్లం రమేష్, కొల్లి అప్పారావు, పిడుగు మంగ లక్ష్మి, గణేష్, అరుణ్, అలజంగి శ్రీను, శేఖర్, శివ, ఈశ్వరరావు, రాము, రామకృష్ణ టిడిపి నాయకులు , కార్యకర్తలు , మహిళలు పాల్గున్నారు.



# స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ్ విశాఖ, స్వచ్ఛ్ దివస్..



● కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బొమ్మిడి రమణ





**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 18 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ్ విశాఖ స్వచ్ఛ్ దివస్ లో భాగంగా ముఖ్యమంత్రి ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా 90వ వార్డ్ లోని బాజి జంక్షన్ సంత వెనుక శ్రీనివాస్ నగర్ లో ఉన్న జీవీఎంసీ పంచతత్వ పార్క్ నందు స్వచ్ఛ్ దినోత్సవం సందర్భంగా 90వ వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రమదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్క్ కమిటీ అధ్యక్షులు పంచదార్ల శ్రీధర్, పార్క్ కమిటీ సభ్యులు, పార్క్ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సజావుగా కొనసాగుతున్న కానిస్టేబులు ఉద్యోగాల నియామక ప్రక్రియ







**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్**

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 18 :** కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ అన్నారు. స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ జనవరి 18న తెలిపారు. జనవరి 18న నిర్వహించిన 12వ రోజు పి.ఎం.టి. మరియ పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 336 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారని, వారిలో 256 మంది

అభ్యర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియుపి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యా

యన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా పర్యవేక్షించారు. అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్లున్ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమతించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ కొలతలను నిర్ధారించి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నియామక ప్రక్రియ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వర రావు, ఇన్స్పెక్టర్ లు ఎస్.బాల సూర్యరావు, టీ.కళ్యాణి, ఎల్.మన్మధరావు, బి.రామకృష్ణారావు, ఐ.టి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, పీఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.



# గోపాలపట్నంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ స్వచ్ఛ విశాఖ కార్యక్రమం







**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 18 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుతో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ దివాస్ స్వచ్ఛ విశాఖలో భాగంగా పరిసరాలను పరిశుభ్రత చేయాలనీ పిలుపులో భాగంగా జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ అడిషనల్ కమిషనర్ సోమ్మన్నారాయణ చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ నరేష్ కుమార్ జోన్ 8 జోనల్ కమిషనర్ హేమవతి అసిస్టెంట్ మెడికల్ అధికారి డాక్టర్ అప్పలనాయుడు శానిటేషన్ సూపర్వైజర్ వెంకటరమణ ఆదేశాలతో స్థానిక 92 వ వార్డు వుడా కాలనీ వీధులు పార్కులు శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడిపి 92వ వార్డు ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని నేను సైతం అంటూ పరిసరాలను శుభ్రపరిచి స్వచ్ఛవిశాఖ స్వచంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటేషన్ అధికారి గోపి శానిటేషన్ కార్యదర్శులు టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు ఔట్ సోర్సింగ్ సూపర్వైజర్స్ అధికశంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## తీవ్ర కాలుష్యం వేద జల్లుతున్న ఫార్మా వ్యర్థాలు

- ఫార్మా వ్యర్థాలను గుట్టు చప్పుడు కాకుండా
- మండిస్తున్న ఫార్మా కంపెనీలు,
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్లు
- విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు





**పరవాడ ,పెన్ పవర్, జనవరి 18 :** పరవాడ మండలం తాడి గ్రామంలో ఫార్మా వ్యర్థాలను గ్రామాన్ని ఆనుకొని శివాలయం దగ్గర కొండ ప్రాంతంలో ఫార్మా వ్యర్థాలను తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా ఫార్మా వ్యర్థాలను మండించడం వలన తీవ్రమైన కాలుష్యం వెదజ ల పడుతుందని దీనికి కారణమైన యాజమా న్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ డి మాండ్ చేశారు. శనివారం వ్యర్థాలు మండిస్తు న్న ప్రాంతాన్ని సిఐటియు గని శెట్టి సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు గల్లా భార్గవ్ పరిశీలించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడు తూ రాంకీ యాజమాన్యం చెక్పోస్టులు సక్రమం గా నిర్వహించకపోవడం వల్ల వ్యర్థాలు ఆరుబ యట గ్రామాలను ఆనుకొని వేసి మండిస్తున్నార ని దీనివల్ల తీవ్ర కాలుష్యం వేద జలబడుతుం దని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్లు విచారణ చేసి చర్యలు తీసుకోవా లని గని శెట్టి డిమాండ్ చేశారు

## టిడిపి కార్యాలయంలో రక్తదానం చేసిన టిడిపి శ్రేణులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 18 :** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుమారు వందమంది రక్తదానం చేశారు. ముందుగా తెలు గుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లంకి భరత్,తోట రత్నం , ఎర్నాగుల జగదీష్, కాళ్ల శంకర్, నడిగట్ల, కోయిలాడ వెంకటేష్, దా సన సత్యనారాయణ బర్ల బాలకృష్ణ , పద్మ సీఎం రమణ, అక్కిరెడ్డి జగదీష్,బుచ్చా రామ్ రెడ్డి ,పొడుగు కుమార్, కోట నరేష్ బంటుపల్లి సూర్యనారాయణ, జఫ్ రూల్లా,వాసుపల్లి రాం కుమార్, సారి పల్లి మహేష్,ఉరుకూటి గణేష్, మైలపల్లి శ్రీనివాసరావు,కోరాడ చిన్న, గణగల్లా సత్య, తోట శ్రీదేవి, దువ్వాడ లక్ష్మి భార్గవి,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పోస్ట్

**చంద్రబాబుకు విజ్ఞప్తి**

**కడప, పెన్ పవర్ జనవరి 18:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను ప్రోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు.కాగా, కడప జిల్లా మైదుకూరులో శనివారం నిర్వహించిన "స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్‌ప్లాంట్, కొప్పర్తి ఇండస్ట్రీయల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. జనవరి చివరికల్లా వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని, గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని తెలిపారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు 'సంకల్ప రథం' తో ప్రచారం

విజయనగరం వన్ టౌన్ సి.ఐ ఎస్.శ్రీనివాస్





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 18** :మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను యువ తకు వివరించి, వారిని మాదక ద్రవ్యాల అలవా టుకు దూరం చేసేందుకు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో 'సంకల్ప రథం'తో ప్రచారం చేపడుతున్నట్లుగా విజయనగరం వన్ టౌన్ సి. ఐ ఎస్.శ్రీనివాస్ జనవరి 18న తెలిపారు. ఈ సందర్భంగా విజయనగరం వన్ టౌన్ సి.ఐ.ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ – విజయనగరం జిల్లా ఎ స్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ గారి ఆదేశాలతో యువతతోపాటు డ్రగ్స్ కు అలవాటు ఉన్న వ్య క్తులు, ప్రజలకు 'సంకల్పం' కార్యక్రమాన్ని మరిం త చేరువ చేసి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేం దుకు సంకల్పించి ప్రత్యేకంగా రూపొందించిన 'సంకల్ప రథం' తో ప్రజల్లో మరింత చైతన్యం తీసుకొని వచ్చేందుకు గాను జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారన్నా రు. ఇందులో భాగంగా విజయనగరం వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ , ఎస్ఐ రామ గణేష్ మరి యు వారి సిబ్బంది కలిసి విజయనగరం పట్ట ణంలోని చైతన్య డిగ్రీ కాలేజ్ సందర్శించి 'సంక ల్ప రథం' వాహనాన్ని నిలిపి, వీడియోలు ప్రద ర్శించి ప్రజలకు, యువతకు మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలు, దు ష్ప్రభావాల గురించి, రహదారి భద్రత, మహి%ఎ% ళల భద్రత, సైబరు మోసాలు వివరిస్తూ అవగా హన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం తో యువత తమ జీవితాలను నాశనం చేసు కుంటున్నారని వాటి జోలికి పోకుండా మంచి వైపు పయనించాలన్నారు. మత్తు పదార్థాలు వినియోగం వలన కలిగే అనర్ధాలను వీడియోల ద్వారా వివరించి అవగాహన కల్పించారు. సైబ రు మోసాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా

ఉండాలని ఎవరైనా సైబరు మోసానికి గురైతే 1930కు ఫిర్యాదు చేయాలని విజయనగరం వన్ టౌన్ సి.ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్, ఎస్.ఐ రామ గణేష్ మరియు పోలీసు సిబ్బంది ఆయా గ్రామాల్లో యువత, ప్రజలు పాల్గొన్నారు.

# బీచ్ రోడ్ వద్ద మార్నింగ్ వాకర్స్ కోసం మెడికల్ క్యాంప్

సి.పి.ఆర్ శిక్షణ - జెసి ఐ వైజాగ్





**స్టాపర్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 18,** సమాజ ఆరోగ్యం మరియు మేలుకోసం కట్టుబ డి ఉన్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ జెసిఐ వైజాగ్, బీచ్ రోడ్ వద్ద మార్నింగ్ వాకర్స్ కోసం ప్రత్యేకం గా రూపొందించిన మెడికల్ క్యాంప్ మరియు సి.పి.ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం మంచి ఆరోగ్యం పై అవగాహన పెంచడం మరియు ప్రాణాలను కాపాడే అనివార్య నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జెసిఐ వైజాగ్ అధ్యక్షురాలు డాక్టర్ చరిష్మ, డాక్ట ర్ అమృత తిలక్ మరియు డాక్టర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించే వ్యక్తులు, దారి వెంబడి వెళు న్నవారు ఈ క్యాంప్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

డాక్టర్ చరిష్మ స్వయంగా (కార్డియోపల్మనరీ రెసుసిటేషన్) శిక్షణ నిర్వహించారు. మానికిన్లపై సరైన పద్ధతులను ప్రదర్శించి, పాల్గొన్నవారికి అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్ యొక్క ప్రా ముఖ్యతను వివరించారు. ఆమె మాట్లాడుతూ, "అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో సి.పి.ఆర్.అందించడం ప్రాణాలను కాపాడగల దు. ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యాన్ని నేర్చుకోవడం ఎంతో అవసరం" అని తెలిపారు. అదనంగా, డా క్టర్ అమృత తిలక్ మరియు డాక్టర్ కుమార్ ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు సంప్రదింపు లను అందించారు. ఆరోగ్యాన్ని మెరుగుపరచ డం, ప్రాథమిక వైద్య సమస్యలను పరిష్కరించ డం గురించి వారు అమూల్యమైన సలహాలను అందించారు. ఈ కార్యక్రమం పాస్ట్ జోన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ బొట్టా, జోన్ ఆఫీసర్ కిరణ్ పొలిపల్లి, జెసి బ్రహ్మాజీ (పూర్వ అధ్యక్షుడు), జెసి శ్రీకావ్య మరియు ఇతర సభ్యుల సాక్ష్యంతో మరియు మద్దతుతో విజయవంతంగా నిర్వ హించబడింది. ఈ కార్యక్రమం పాల్గొన్న వారిలో విశేష స్పందనను కలిగించింది. జెసిఐ వైజాగ్ నిర్వహించిన ఈ ఆరోగ్య కార్యక్రమంపై వారు తమ అభినందనలు వ్యక్తం చేశారు.

జె.సి.ఐ వైజాగ్ నిర్వహించే మరిన్ని ఆరోగ్య కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకోవ డానికి, లేదా ఈ కార్యక్రమాలలో భాగస్వామ్య మవ్వాలనుకుంటే, 8074432562 నంబర్‌లో సంప్రదించండి.

# సీలేరులో పులి అంటూ ప్రచారం...






భయాందోళనలో గ్రామస్తులు...

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరు గ్రామంలో పులి సంచరిస్తుంది అని ప్రచారం జోరు అందుకుంది. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో విశాఖపట్నం నుంచి సీలేరు మీదుగా భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కొందరి ప్రయాణికులు ఏపీ జెన్ కో చెక్ పోస్ట్ దాటి ఊర్లోకి వస్తుండగా ఫారెస్ట్ డిపో లో పులి నడుచుకుంటూ వెళుతూ కంటపడిందని కొందరు వ్యక్తులకు చెప్పారు. ఈ విషయం ఆ నోట ఈ నోటా ఊరంతా పాకిరింది. దీంతో ఊర్లోకి పులి వచ్చిందని ప్రచారం జరగడంతో స్థానికులు భయాందోళన చెందారు. దీనిపై కొందరు బస్సు డ్రైవర్ ని అడగగా మేము చూడలేదని ప్రయాణికులు చూశారని చెప్పారు అని వివరించారు. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు పులి తిరిగిన డిపో పరిధిలోకి వెళ్లినప్పటికీ ఎటువంటి అనువాళ్ళు దొరకలేదు. ఈ విషయంపై కచ్చితమైన సమాచారం ఇవ్వలేమని రేంజ్ అధికారి వెంకట్రావు తెలిపారు. ఈ మధ్యకాలంలో సీలేరు రేంజి పరిధిలో సప్పర్ల అటవీ ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా బెంగాల్ టైగర్ (పెద్దపులి) కనిపించింది. ఆ పులి ఆచూకీ కోసం ఇప్పటికే అటవీ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేపడుతున్న తరుణంలో సీలేరు అటవీ డిపో పరిధిలో పులి కనిపించింది అనడం మరింత భయాన్ని గురిచేస్తుంది.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంలో మరింత పురోగతి






- ఐసీటీ, ఏఐ వంటి సాంకేతిక సహాయంతో వేగవంతమైన తీర్పులు సాధ్యం
- సౌత్ జోన్-2 జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ ప్రారంభో త్సవంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి పి.ఎస్. నరసింహ
- చట్టపరమైన హక్కులపై ప్రజలకు విరివిగా అవ గాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్టణం, జనవరి 18** :మధ్యవర్తిత్వం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించటం ద్వారా కేసులకు సత్వర పరి ష్కారం లభిస్తుందని, పురోగతి కలుగుతుం దని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర సింహ పేర్కొన్నారు. ఐసీటీ, ఏఐ వంటి సాంకేతి క సహాయంతో వేగతంతమైన తీర్పులు ఇవ్వొ చ్చని అభిప్రాయపడ్డారు. మధ్యవర్తిత్వం, ఆర్బి ట్రేషన్ విధానాల్లో మరిన్ని పారదర్శక పద్ధతు లు అవలంబించాల్సి ఉందని పేర్కొన్నారు. నేష నల్ జ్యుడీషియల్ అకాడెమీ, ఆంధ్రప్రదేశ్ జ్యుడీ షియల్ అకాడెమీ సంయుక్త ఆధ్వర్యంలో విశా ఖపట్నంలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా రెండు రోజుల పాటు 18, 19వ తేదీల్లో జరగబో యే సౌత్ జోన్ – 2 ప్రాంతీయ సదస్సులో భాగం గా తొలి రోజు కార్యక్రమాన్ని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, నేష నల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ అని రుద్ధ బోస్, ఝూర?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ రామచంద్ర రావు, ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జి. నరేందర్ లతో కలిసి శనివారం ఉదయం జస్టిస్ పి.ఎస్. నరసిం హ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎం దరో మహానుభావులు అందరికీ వందనాలు అం టూ తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. న్యాయ పరమైన అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించే విషయాల్లో లా కమిషన్, నేషనల్ జ్యుడీషియల్ అకాడెమీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి కాన్ఫరెన్స్ లు కోర్టుల వ్యవహా రాలు, న్యాయమూర్తులు అనుసరిస్తున్న విధా నాలు, పద్ధతులపై తప్పకుండా ప్రభావితం చూ పిస్తాయన్నారు. అవసరం లేని సుదీర్ఘ వాదన లు, సంబంధం లేని ప్రక్రియలు, కాలయాపన చేయడానికి జరుగుతున్న వివిధ రకాల పిటీష న్లు న్యాయవ్యవస్థపై తీవ్ర ఒత్తిడి చూపిస్తున్నా యన్నారు. వీటి నుంచి బయటపడి సాంకేతితో కూడిన విధానాలను పాటించాలని జస్టిస్ నర సింహ సూచించారు. న్యాయమూర్తులు, న్యా యవాదులు ఒక్కటిగా కలిసి పని చేస్తే కక్షిదా రులకు మంచి తీర్పులు వస్తాయని అభిప్రాయ పడ్డారు. ఈ తీర్పుల ప్రభావం ఎగువ కోర్టులపై పని చేస్తుందన్నారు. చిన్నచిన్న కేసులు, మోటా ర్ ప్రమాద కేసులు, కుటుంబ న్యాయస్థానానికి సంబంధించిన వివిధ కేసులు 12 ఏళ్లకు పైగా కాలయాపన జరుగుతోందని గుర్తు చేశారు. ఐసీటీ, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ప్రయోజనాలు ఎన్ని ఉన్నా యో. ఇబ్బందులు కూడా అధేవిధంగా ఉన్నాయ ని పేర్కొన్నారు. ఉదాహరణకు కంప్యూటర్ వాడకం ద్వారా చేతిరాత నైపుణ్యం కోల్పోతాం, స్వతహాగా ఆలోచించే శక్తిని కూడా కోల్పోతా మని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో ప్రతి చిన్న విషయానికి దిగువ కోర్టులను విస్మరించి నేరుగా హైకోర్టులో దాఖలు చేస్తున్న విషయాన్ని తన ప్రసంగంలో ప్రస్తావించారు. చట్టబద్ధమైన హక్కు లపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిచట్టబద్ధమైన హక్కులపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పిం చాల్సిన ఆవశ్యకత ఉందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూ ర్ పేర్కొన్నారు. దీని ద్వారా ప్రజల్లో న్యాయవ్య వస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని, ఎన్నో సవాళ్లకు పరిష్కారం లభిస్తుందని, ఎన్నో అడ్డం కులను తొలగిస్తుందని అన్నారు. కాగిత రహిత న్యాయస్థానాల సాధన ఎంతో దూరంలో లేదని ఒక ఉదహరణగా పేర్కొన్నారు. దిగువ న్యాయ స్థానాల్లో కేసుల విచారణ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కేసులు విచారణలో మానవ త్వం, మానవ హక్కులు, మధ్యవర్తిత్వం, ప్రత్యా మ్నాయ మార్గాలు పాటించాలన్నారు. ఈ విధా నాల వల్ల ఏ కక్షిదారునికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు. సమర్థవంతమైన తీర్పులు వస్తా యన్నారు. తీర్పుల వెలువరణలో ప్రమాణాలు పాటించడం ముఖ్యం అన్నారు. దిగువ కోర్టుల పరిధిలో సాంకేతికత విషయంలో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే పూర్తి కంప్యూ టర్ ఫైలింగ్, కృత్రిమ మేథా సేవలు, కాగిత రహి త మార్పులు, వంటివి అమలులోకి వస్తాయ న్నారు. ఐటీ రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ ఆధునిక విధానాన్ని అమల్లోకి తెస్తున్నట్లు ఆ యన చెప్పారు. న్యాయ వ్యవస్థకు న్యాయవా దులు, న్యాయమూర్తులు రాయబారులు వంటి వారిని భవిష్యత్తులో వచ్చే విప్లవాత్మక మార్పు లకు అనుగుణంగా సాంకేతిక నైపు ణ్యాన్ని అందిపుచ్చుకోవాలని హితవు పలికారు. సగటు న 38 లక్షల కేసులు నమోదవుతున్నాయిజస్టిస్ అనిరుద్ధ బోస్,సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయ మూర్తి, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ అనిరుద్ధ బోస్ మాట్లాడుతూ రోజురోజు కూ కేసుల నమోదు సంఖ్య పెరుగుతూ వస్తోంద ని, దేశవ్యాప్తంగా గత ఏడాది 37 లక్షల కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశం లోని అన్ని న్యాయస్థానాల్లో 4.5 కోట్ల కేసులు పరిష్కరించాల్సి ఉందని గుర్తు చేశారు. గత సంవత్సర గణంకాలను చూసినట్లయితే సగటు న ఒక సంవత్సర కాలంలో 38 కేసులు నమోద వుతున్నాయని తెలిపారు. జనాభా పెరుగుదల తో పాటు కేసులు సంఖ్య కూడా పెరుగుతుంద న్నారు. ముఖ్యంగా అతి తక్కువ సమయంలో పరిష్కరించవలసిన కుటుంబ న్యాయస్థానం, మోటార్ ప్రమాదాలు, నిరాధారణ కలిగిన చెక్కు లు వంటివి సత్వర పరిష్కారానికి కూడా జా ప్యం ఇటువంటి వాటి విషయంలో మధ్యవర్తి త్వ ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయ డం మంచిదన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణయ్య తీర్పులను ఉటంకించారు. సాంకేతిక తో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా ముఖ్యమన్నారు. న్యాయం అందరికీ అందుబా టులో ఉండాలని అభిప్రాయపడ్డారు. పలు అం శాలపై సుదీర్ఘ చర్చ తొలిరోజు శనివారం ముం దుగా న్యాయస్థానాల్లో వాజ్యాల జాబితా అన్వే షణ – మినహాయింపులు అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరగ్గా రిసోర్స్ పర్సన్లుగా పి.ఎస్. నరసిం హ, జస్టిస్ జయశంకరన్ నంబియార్ పలు అం శాలపై వారి అనుభవాలను, అభిప్రాయాల ను పంచుకున్నారు. ఇతర సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు బదులి చ్చారు. అలాగే కేసుల పరిష్కారంలో ప్రత్యా మ్నాయ పద్ధతుల అనుసరణ అనే అంశంపై ద్వితీయ చర్చ జరగ్గా... జస్టిస్ శామ్ కోషి, జస్టిస్ అనిత సుమంత్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. మధ్యవర్తిత్వ విధానంలో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పద్దతులు, ఆన్లైన విధానాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం డిజిటిల్ డివైడ్ – రోల్ ఈ.సర్వీసెస్ అనే అంశంపై జస్టిస్ అను శివరామన్, జస్టిస్ సీఎం జోషిల ఆధ్వర్యంలో చర్చ సాగింది. పలు అంశాలపై వివరణ ఇస్తూ ఇతర న్యాయమూర్తు ల సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా కోర్టుల న్యాయమూ ర్తులు, విశాఖపట్టణం జిల్లా కోర్టు ప్రధాన న్యా యమూర్తి ఆలపాటి గిరిధర్, న్యాయ సేవాధికా ర సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, విశాఖ కోర్టు పరిధిలోని ఇతర న్యాయమూర్తులు తదితరు లు పాల్గొన్నారు.

# తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్





లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవంలో భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్, జనవరి 18** :తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ సదా స్మరణీయుడని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసెంబ్లీ హాల్ లో శనివారం జరిగిన లోక్ నాయక్ ఫౌండేషన్ ఎన్టీఆర్ 29 వ పుణ్య తిథి, ఎ.ఎన్.ఆర్. శత జయంతి ఉత్సవా ల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు వారి గుండె చప్పుడైన ఎన్టీఆర్ అనే మూడు అక్షరా లు ఒక ప్రభంజనమని పేర్కొన్నారు. వివిధ రం గా ల్లో అత్యున్నత సేవలందించిన ప్రముఖుల కు గడిచిన 20 ఏళ్లుగా ఎన్టీఆర్ పుట్టిన రోజున లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాలు అందిస్తు న్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నిబద్ధతను ప్రశంసిం చారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో ఎన్నికల్లో గెలవడమే ప్రధానమని లక్ష్మీప్రసాద్ చెప్పిన మాటను ప్రేరణగా తీసుకుని ఆరు సార్లు ఓటమి లేకుండా ఎన్నికవుతూనే వస్తున్నానని వివరించారు. ఎన్టీఆర్ పై లక్ష్మీప్రసాద్ కు ఉన్న అభిమానానికి హద్దులు లేవన్నారు. హెల్త్ యూ నివర్సిటీకి ఎన్టీఆర్ పేరును మార్పు చేశారన్న ఒకే ఒక్క కారణంతో వైసీపీ ప్రభుత్వంలో కేబినె ట్ ర్యాంక్ పదవిని లక్ష్మీప్రసాద్ తృణ ప్రాయంగా వదిలేశారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా లక్ష్మీప్రసాద్ కు అభిమానులు ఉండడాని కి కారణం నిరతరం మానవ సంబంధాలను కొన సాగించడమేనని తెలిపారు. త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, లోక్ నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ప్రము ఖ నటుడు కన్నెగంటి బ్రహ్మానందం, నిర్మాత సి. అశ్వనీదత్, దర్శకుడు వై.వి.ఎస్. చౌదరి, లావు రాణి రుద్రమదేవి, లోక్ నాయక్ ఫౌండేషన్ కా ర్యదర్శి ఎన్.బాబయ్య తదితరులు మాట్లాడా రు. లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కార గ్రహీత లు కవి అందెశ్రీ,, ఖాజా మొహిద్దీన్, దీపా వెంక ట్, శాస్త్రి, డాక్టర్ హరినాథ్ పోలిచర్లలను సత్క రించారు.

# చింతపల్లి లో ఎన్టీఆర్ కు ఘన నివాళి.




**నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం పెట్టిన పార్టీ తెదేపా.**

**తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు. అరకు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి.**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 18:-** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసి తెలుగు జాతికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన నవరస నటనా సార్వభౌముడు, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని ఆ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, చల్లంగి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, దేపూరి వెంగళయ్య, మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం లతో కలిసి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అన్నారు. నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ కల్పించాలని నినాదంతో పెట్టిన పార్టీ తెదేపా అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన మహా పురుషుడు ఎన్టీఆర్ అన్నారు. నటుని గానే గాక రాజకీయ రంగంలోనూ చరిత్రలను తిరగరాసిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఎన్నెన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ ప్రజల పక్షాన నిలిచిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెదేపా అన్నారు. కోటి సభ్యత్వాల నమోదుతో చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, బేరా సత్యనారాయణ, గోకాడ సత్యనారాయణ, నాయకులు దొరబాబు, జి మంగు, కంట వెంకటరమణ, షేక్ ఖాసిం వల్లి, జి అబ్బాయి నాయుడు,, మామిడి రాజబాబు, చెన్నకేశవ సోమేశ్వరరావు, ఏనుగుల సత్యనారాయణ, మంగులు ఉపేంద్ర, చిందాడ అప్పారావు, మహిళా నాయకురాలు దేపూరి కృష్ణవేణి, బేతా నూకరత్నం, సేవా ఈశ్వరమ్మ, ఇతర నాయకులు, జనసైనికులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ముమ్మన





**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 18 :** జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం నియర్ హౌసింగ్ బోర్డ్ కోలని పార్కు నందు ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం నాడు నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బిజెపి నేత, స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొన్నారు. పరిశుభ్రత కోసం, మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కోసం అవగాహన కార్యక్రమం ప్రతిజ్ఞ చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమం కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కార్పొరేటర్ ముమ్మన పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భముగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని, ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రం ఉంచుకోవాలని, ప్లాస్టిక్ కవర్లు బదులుగా గుడ్డ, నార సంచులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చినముషీడివాడ మండలం బిజెపి 95, 97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, బీజేవైఎం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్ మరియు కోలనీ ప్రతినిధులు, 95వ వార్డు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు, పారిశుద్ధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు అంకిత భావంతో పనిచేయాలి






**స్థాయీ సంఘ సమావేశాల్లో అధికారులను ఆదేశించిన జెడ్పీ ఛైర్పర్సన్ జె.సుభద్ర**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి, 18** : ప్రజా సమస్యలపై అంకిత భావంతో పనిచేయా లని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించా రు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన స్థా యీ సంఘ సమావేశాలుతో పాటు జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం ఉద యం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరి గింది. ఈ సందర్భముగా గ్రామీణాభివృద్ధి, పం చాయతీరాజ్ పనులు , ఆర్థిక ప్రణాళికలు,తది తర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భము గా జెడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ సంవత్సర ముకు ఒక సారి బడ్జట్ సమావేశం జరుగుతుం దని అదేవిధంగా 2025-26 ఆర్థిక సంవతర్స మునకు సంబంధించి అంచానాల బడ్జట్ మరి యు వ్యయాలను సభ్యుల ఆమోదం కోరకు నే డు ప్రవేశ పెట్టడం జరుగిందన్నారు. జిల్లా పరిష త్ కు సంబంధించి భవనాలు, అతిధి గృహాలు, షాప్ లు, మరియు స్థలాలు ఎవిధంగా అభివృ ద్ధి చేయాలనే విషయమై సూచనలు సలహాలు, సభ్యుల నుండి కోరారు. ఇతర రాష్ట్రాలలో జరుగుతున్నఅభివృద్ధి కార్యాక్రమాలను అధ్య యనం చేసెందుకు సభ్యులను తీసుకు వేళ్లెందు కు ప్రయత్నస్తామన్నారు.జిల్లా పరిషత్ ముఖ్య కార్యానిర్వహణ అధికారి మాట్లాడుతూ ఉమ్మి డి విశాఖ జిల్లాలో జిల్లా పరిషత్ నకు సంబంధం చి 19 అతిధి గృహాలు ఉన్నాయని వాటిలో కొన్ని మరమ్మత్తులు చేయించి మరలా వినియో గంలోకి తీసుకొనివస్తామన్నారు. మెంయింటెన్స్ లో ఇంబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తామన్నారు. ఆధాయ వనరులు పెంచుకు నేలా, సంస్థ ఆస్తూలు పూర్తి స్థాయిలో వినియో గంలోకి తీసుకు వచ్చేలా సభ్యులు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి సవరణ బడ్జట్, మరియు 2025-26 ఆర్థిక సంవత్సర మునకు సంబంధించి అంచనా ఆధాయం రూ.1589,13,81,635/- మరియు అంచనా వ్యయం రూ.1586,08,58,235/- లకు సంబం ధించి సభ్యులు ఆమోదం తెలిపారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు రేగం మత్స్య లింగం , ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, గవర కార్పొ రేషన్ ఛైర్మన్ మల్లా సురేంద్ర, కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పిడి విజయకుమార్, జడ్పి టిసిలు, ఎంపీపీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హెచ్.ఎస్.ఎల్ ఆఫీసర్ అసోసియేషన్ క్రీడా పోటీలు





**ములగాడ,పెన్ పవర్, జనవరి 18 :**నూతన సంవత్సరం సందర్భంగా ప్రతీ సంవత్స రం లాగే ఈ ఏడాది కూడా హిందూస్తాన్ షిప్ యార్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడల పోటీలు జరిగాయి.శనివారం జరి గిన క్రికెట్, బాడ్మింటన్, చెస్, కార్రోమ్స్ ఫైనల్ పోటీలలో విజేతలకు షీల్డు లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా చైర్మన్ మరియు మేనేజంగ్ డైరెక్టర్ హేమంత్ ఖత్రి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగకరమని ప్రతీ ఉద్యోగి రోజులో కనీసం ఒకగంట క్రీడలు కోసం కేటాయించాలని వాటికీ కావలసిన మౌలికసదుపాయాలు పూర్తి గా కాలనీ లో ఉన్నాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ గిరిదీప్ సింగ్, వెంక టేశ్వర్లు, రాకేష్ ప్రసాద్, మరియు ఉన్నతాధికా రులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం





- **ప్రతినెల మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రతను ప్రజల భాగస్వామ్యంతో చేసుకోవాలని అవగాహన ర్యాలీ.**
- **ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని పరిసరాలను పరిశుభ్రత కార్యక్రమం నిర్వహణ.**
- **మండల ప్రత్యేక అధికారిని, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎల్ రజిని.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 18.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారిని, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎల్ రజిని ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ మీద అవగాహన ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డిడి రజిని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని, ప్రతి నెల మూడవ శనివారం ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో కలిసి పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. ఒక్కో నెల ఒక్కో థీమ్ ను ఎంచుకొని పరిసరాల పరిశుభ్రతను ప్రజల భాగస్వామ్యంతో చేసుకోవలసి ఉంటుందన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని, డస్ట్ బిన్లలో మాత్రమే చెత్త వెయ్యాలని సూచించారు. స్వచ్ఛత పరిశుభ్రత ప్రజల జీవన విధానం కావాలని, ప్రతి ఒక్కరిలో చెత్త రహిత సమాజం కావాలనే ఆలోచన రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ బాబు,ఈఓపిఆర్డి చిన్నన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రమజీవుల ఆశాజ్యోతి నందమూరి తారకరా మారావు

**ములగాడ,పెన్ పవర్, జనవరి 18 :**విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 59 వ వార్డు కొత్తనక్కవానిపాలెం వీ.ఐ. సీ.ఎల్.యు కార్యాలయం నందు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివ్వాలర్పించిన యూనియన్ నాయకులు కార్మికులు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు ఆశయాలకు అనుగుణంగానే విశాఖ ఇండస్ట్రీయల్ ఏరియా కాంట్రాక్టు వర్కర్స్ అండ్ లేబరు యూనియన్ పనిచేస్తుందని,నాడు ఎ.న్టీ.ఆర్,నేడు సి.బి ఎన్, నారా లోకేష్ బాబు ప్రజల పట్ల కనబరు స్తున్న ప్రేమానుభావాలు సేవా మార్గాలను మా వి.ఐ.సి ఎల్ యు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గా మా వంతు సేవలను కాంట్రాక్టు కార్మికులకు అందించేందుకు కృషి చేస్తున్నామని , ప్రతి ఒక్క రి న్యాయబద్ధమైన ఆలోచనలను, సంబందిత విషయాలపై కార్మిక మిత్రులకు మా యూనియ న్ అవగాహన కల్పిస్తుందని త్వరలో కాంట్రాక్టు కార్మికులు పూర్తి స్థాయిలో చైతన్యవంతు లవుతారని విజ్ఞప్తి చేయడమైనది !

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com